స్థాపితము 1928 రిజిస్టరునెం ఎ.92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం,ఏ

సంపుటి: 14 సంచిక: 259 :: హైదరాబాద్, బుధవారము 4-10-1961 :: 6 పేజీలు 7 నయాపైసలు

కటాంగా-సమితి చర్చలు భగ్నం

ఎలిజబెత్‌విల్, అక్టో 3: ఉత్తర కటాంగాలో సమితి సేనలు యుద్ధ విరమణను ఉల్లంఘించినట్లు మోంబే ఆరోపించిన పిమ్మట సమితికి కటాంగా అధికారులకుమధ్య సాగుతున్న సంప్రదింపులు నేడు భగ్నమయ్యాయి. పరిస్థితి తీవ్రమేగాని పరిష్కారానికి అవకాశం లేకపోలేదని సమితి ప్రతినిధి అన్నాడు.

బెర్లిన్ సమస్యకు కెనడా పరిష్కార సూచన

న్యూయార్క్, అక్టో 3: ఐక్యరాజ్య సమితిలో కెనడా నేడొక సూచనచేస్తూ సమితి పర్యవేక్షణలో ఉభయ బెర్లిన్‌లపైన అంతర్జాతీయ పరిపాలన ఏర్పాటును పరిష్కారమార్గంగా ప్రతిపాదించింది.

మొదటి బహుమతి లక్ష రూపాయలు!

1. కె. సి. చారిటీస్ ఫండు
ముగింపు తేదీ: 12-10-61 ... డ్రా తేదీ: 19-11-61
1 టిక్కెట్టు రు. 1.15; 6 టిక్కెట్లు రు. 5-15; 14 టిక్కెట్లు రు. 12-00

2. బారాబతి రాఫిల్ (కటక్)
ముగింపు తేదీ: 15-12-61 ... డ్రా తేదీ: 14-1-62
1 టిక్కెట్టు రు. 1-15; 9 టిక్కెట్లు రు. 6-65; 18 టిక్కెట్లు రు. 12-00

ఆధరైజుడు డిస్ట్రిబ్యూటర్సు:- ది. మోడరన్ న్యూస్ ఏజన్సీ, బిసెంటురోడు, విజయవాడ-2.

సిజాయితీ విధానాలే శ్రీరామరక్షగా భారతదేశ పురోగమనం

జస్టిస్ శ్రీ శేషాచలపతి, మేయర్ శ్రీ రామ్మూర్తినాయుడు టి. బి. సీళ్లను కొంటున్న దృశ్యము.

క్షయవ్యాధి నిరోధక సంస్థకిచ్చే విరాళాలు

ఆదాయపు పన్ను నుండి మినహాయింపునకు కృషి

హైదరాబాద్, అక్టో 3

"ఆత్మవిశ్వాసంతో ఒక్కదివ్వె వెలిగించినా అది చీకటిని పారద్రోలి ఆకాశాన్నావరించగలదు" అని జస్టిస్ శ్రీ శేషాచలపతి నేన్న ఐ. ఎం. ఏ హాల్లో 12వ టి. బి. సీల్ ను ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు. భారత దేశంలో జనాభా విస్తారంగా ఉంది. తదనుగుణముగా టి.బి. వ్యాధికూడా పీడాకరంగానే ఉంది. టి.బి. సీళ్ళను అమ్మి తద్వారా వచ్చేధనంతో వ్యాధిని నిరోధించాలంటే సాధ్యమౌతుందా అన్న ప్రశ్న అక్కరలేదు, ఆత్మ విశ్వాసం, కృషిదీక్ష ముఖ్యంఅని శ్రీ శేషాచలపతి అన్నారు.

ప్రభుత్వ కృషితో పాటు ప్రజలు కూడా చేయూతనివ్వాల్సిన ఉద్యమం టి.బి.సీళ్ళ ఉద్యమంఅంటూ శ్రీ శేషాచలపతి రాష్ట్ర టి.బి సంస్థ కృషి నగరాల్లోకన్న గ్రామాలలో ఎక్కువగా విస్తరించాలన్నారు. టి.బి.వంటివ్యాధి సంక్రమిస్తే కర్మ అనుకొనే రోజులు పోయాయి, శాస్త్ర విజ్ఞానం వల్ల శత్రువు బయటపడ్డాడు ఇకయుద్ధమే అని జస్టిస్ శేషాచలపతి టి బి. నిర్మూలనకీనాడు మందులుఉన్నాయనీ సమకూర్చు కోవలసింది కార్యకర్తలను ధనాన్నీ అని అన్నారు.

సమావేశానికి మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు అధ్యక్షత వహించారు. బాహ్యాకత్తులులుకాక టి. బి. వ్యాధులవంటివి అంతరికశత్రువులనీ సమాజాన్ని యివి కుళ్ళ జేస్తుంటాయనీ వీటిని నిర్మూలించడములో టి. బి. సంస్థకు కార్పొరేషన్ పూర్తిసహాయము అందజేయగలదని ఆయన హామీ ఇచ్చారు. టి బి. అనుపతి సూపరింటెండెంటు డా. కన్వల్ చందర్ రాష్ట్రములో టి. బి. వ్యాధి నిర్మూలనకయి జరుగుతోన్న కృషిని వివరించారు.

మొదట్లో స్వాగతము చెబుతూ టి. బి. సంస్థ కార్యదర్శి, ప్రజారోగ్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు డా॥ కె. సోమయ్య గత సంవత్సరము లక్ష రూపాయలపైగా వసూలు చేయబడ్డాయనీ హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో వెయ్యికి 242 మంది, టి. బి. సీళ్ళు కొన్నారనీ జిల్లాల్లో నిజామాబాదు అగ్రస్థానము పొందిందనీ (వెయ్యికి దాదాపు 50 మంది కొన్నారు) ఆయన తెలిపారు. ఈసారి 2 లక్షల టార్జెటు సాధించగలమన్న ఆశాభావము వెల్లడించారు. టి. బి. సీల్స్ సంచిక, టి. బి. సీల్సు గ్రీటింగ్ కార్డులు యీసారి కొత్తగా అందజేస్తున్నామని ఆయన చెప్పారు. టి. బి. సంస్థకు ఇచ్చే విరాళాలకు ఆదాయపు పన్ను వర్తించకుండా చేయడానికి కృషి జరుగుతున్నదనీ డ్రగ్గిస్టులు, హోటళ్ళు, సినిమా లయజమానులు, మందుల కంపెనీలు, రామకృష్ణమిషన్‌వంటి మానవ సేవా సంస్థలు యీ టి. బి. సీళ్ళ ఉద్యమానికి తోడ్పాటు నివ్వాలని ఆయన అభ్యర్థించారు. (మా. వి)

సిరియాలో కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకత

బీరుట్, అక్టో 3

సిరియాలో ఏర్పడిన క్రొత్త ప్రభుత్వానికి వ్యతిరేకముగా అంతరంగిక ప్రతిఘటన దేశములో అక్కడక్కడ జరుగుచున్నదనే తెలుస్తున్నది. ఉత్తర సిరియాలోని అలెప్పో వద్ద పౌరులకు సైన్యానికి తీవ్రమైన ఘర్షణ జరిగిందట.

సిరియా క్రొత్త ప్రభుత్వం ప్రజలు ఆయుధాల కలిగిఉండరాదని నిషేధించింది. అలెప్పో డెమాస్కస్‌లలోని కళాశాలలు, పాఠశాలలు మూసివేయబడినవి.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

న్యూయార్క్, అక్టో 3

ఇక్కడి మన్‌హాటన్ ఆస్పత్రిలో భారత రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణ మీనన్ తనతలలోని రక్తపుగడ్డకు ఆపరేషన్ చేయించుకుంటారని తెలుస్తున్నది.

సిరియా పరిణామం పట్ల నాసర్ నిగ్రహం

భారతప్రధాని శ్రీ నెహ్రూ అభినందన: విమానాశ్రయంలో స్థానికముఖ్యుల స్వాగతం

(మా విలేఖరి) హైదరాబాద్, అక్టో 3

గత గురువారంనాడు సిరియాలో విప్లవసంభవించిన తరువాత భారతప్రభుత్వ దృక్పథాన్ని మొట్టమొదటిసారిగా వ్యక్తపరుస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ ఆసమస్యపట్ల ఆందోళనను వెలిబుచ్చి ప్రెసిడెంటు నాసరు చూపుతున్న నిగ్రహాన్ని అభినందించారు.

ఢిల్లీనుండి ఎ.ఐ.సి.సి. సమావేశంలో పాల్గొనడానికిమదురై వెళ్లుతూనేడుబేగంపేటవిమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ కొద్దిసేపు ఆగారు.

వీరివెంట శ్రీమతి ఇందిరా గాంధి కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్బారాసింగ్ వచ్చారు.

బేగంపేట విమానాశ్రయములో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ సిరియాలో ఏర్పడిన పరిణామాలపట్ల ఆందోళనను వ్యక్తం చేశారు.

ప్రెసిడెంట్ నాసర్ సిరియాతో ఏర్పడిన వివాదంలో ఓర్మితో వ్యవహరించడాన్ని ప్రశంసించారు. నాసర్ ఈ సమస్యను శాంతియుతముగా పరిష్కరించుకోదలవడం ఆహ్వానింపదగినది అని అన్నారు.

సమితికార్యదర్శి నియామక సమస్య

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డు మృతివల్ల ఏర్పడిన సమస్య పరిష్కరింపబడాల్సిఉన్నదనిఐతేవిధంగా పరిష్కరింపబడాలో తాను చెప్పలేనని కూడా ప్రధాని నెహ్రూఇక్కడ తెలిపారు.

సమితికార్యదర్శిగా అనువైన అర్హమైనవ్యక్తి నియామకాన్ని గూర్చి అగ్రరాజ్యాలు ఒక అంగీకారానికి రావల్సినఅవసరంనిర్లక్ష్యంచేయవలసిన విషయంకాదనీ ఐతేభారతదేశంగూడ ఈ విషయమై తగుసహాయాన్నిచేయుటకు ప్రయత్నించిందని శ్రీ నెహ్రూ అన్నారు. సమితి కార్యదర్శి నియామకాన్ని ఏదో మెజారిటీతో శేల్చివేయడం వాంఛనీయం కాదని చానికి అన్నిరాజ్యాల సహకారం అవసరమని అన్నారు. సమితి కార్యదర్శి మృతి వల్ల శూన్యస్థితి ఏమీ ఏర్పడలేదని అన్ని వ్యవహారాలు సాఫీగానే సాగుతూనెవున్నాయని అన్నారు నెహ్రూ.

ప్రధాని నెహ్రూను బేగంపేట విమానాశ్రయములో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీభీమసేన సచార్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మంత్రిమండలి సభ్యులు అధికార అనధికార ప్రముఖులు కలిశారు. శ్రీనెహ్రూను తీసుకొని వెళ్ళుతున్న ఐ.ఎ.ఎఫ్.విమానము ఈఉదయం 10-15 నిముషాలకు బేగంపేటకువచ్చి 45 నిముషాల తరువాత మదురైకు వెళ్ళిపోయింది. ఈ విమానములోనే ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మదురైకు వెళ్ళారు.

విమానాశ్రయములో స్థానిక కాంగ్రెసు ప్రముఖులు పలువురు ప్రధాని నెహ్రూను, హోం మంత్రి లాల్ బహద్దర్ శాస్త్రిని కలిశారు మహిళలకు రామన్న ఎన్నికలలో తగు ప్రాతినిధ్యం కల్పించే సమస్యపై శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి వాణీరమణారావులు ప్రధానిని అభ్యర్థించారు. వెనుకబడినవర్గాల తరపున శ్రీ జె.బి. ముత్యాలరావు ప్రభృతులు కూడా నాయకుల్ని కలిశారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల అఖిల ఫెడరేషన్ తరపున శ్రీ నాగప్ప, డా. ఎం.ఏ. ఖాన్, డా॥ లూకే, నరసప్పలు ప్రధానికి ఒక మెమోరాండం అందజేశారు.

.....

ఉదయభాను పత్రిక ఆవిష్కరణ

ప్రముఖుల శుభాకాంక్షలు

హైదరాబాదు, అక్టో 3

పత్రికలు పెట్టడంలో మొదలు కాన్పించే ఉత్సాహం క్రమంగా తగ్గిపోయి తేదీతప్పి, క్రమంతప్పి వెలువడటం పేజీలు తగ్గిపోవడం కొనసాగి అంతర్ధానంచెందడం జరుగుతుంటుంది. పత్రికా నిర్వహణలోగల సాధక బాధకాలకు తట్టుకొని నిర్విఘ్నంగా నడువగలుగాలి అని రాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటిహనుమంతరావు ఈనెల మొదటితేదిన ఉదయభాను మాసపత్రిక ఆవిష్కరణ సభకు అధ్యక్షతవహిస్తూ పేర్కొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ భాషా నిలయములో జరిగిన ఈసభలో తొలుత ఈ పత్రిక నిర్వాహకుల పక్షాన శ్రీ పి. మాణిక్యరెడ్డి ఉదయభాను సాహిత్య కళారంగాలలో పని చేస్తుందని ఇది ఏ రాజకీయ పక్షాలకు గ్రూపులకు చెందినదికాదని రాష్ట్రం దేశం వివిధ రంగాలలో ప్రగతికి జరిపే కృషిని ప్రతిబింబిస్తుందని వివరించారు.

ఈపత్రికను ఆవిష్కరిస్తూ డాక్టర్ దివాకర్ల వేంకటావధాని పత్రికలో గల వివిధరచనల ప్రాశస్త్యాన్ని సమీక్షించి పత్రిక అభివృద్ధికి తగు సలహాలు ఇచ్చారు. మన రాష్ట్రంలో పత్రికలు ముఖ్యంగా మాసపత్రికలసంఖ్యచాలా తక్కువఅని అక్షరాస్యత పెరుగుతున్నందున ఇట్టి పత్రికలకు ఉజ్జ్వలభవిష్యత్తు ఉండగలదని ఆశించారు. శ్రీ చలమచర్ల రంగాచార్యులుగారు తమ ఆశీస్సుల అందచేస్తూ పత్రిక చిరకాలం ఆంధ్ర ప్రజకు సేవ చేయగలుగాలని ఆకాంక్షించారు.

డాక్టర్ గిడుగు సీతాపతి మాట్లాడుతూ పత్రికలు వెలువడి మఖలో పుట్టి పుబ్బలో మాడిపోయిన విధంగా అవుతున్నాయని చాలాకొద్ది పత్రికలు మాత్రమే నిలద్రొక్కుకొనినడుస్తున్నాయంటే నిర్వాహకుల ప్రధానంగా లోపమేమీకాదని దేశంప్రజలు వానిని సరిగా ఆదరించడంలేదని చెప్పాల్సి వస్తుందని అన్నారు. ఇంకాఇట్టిఉత్తమ స్థాయి పత్రికలు ఎన్నో వెలువడాలని అన్నారు.

శ్రీ వి.వి. రెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. (స్వ. వి.)

భవిష్యత్తు పట్ల నిరుత్సాహానికి తావులేదని ప్రధాని ప్రకటన

ఎ. ఐ. సి. సి. లో ప్రతిపాదనకై మధురలో కాంగ్రెసు కార్యవర్గంచే తీర్మానాల పరిశీలన

మధుర, అక్టో 3

"భారతదేశ ప్రగతికి అటుంకమేమీలేదు. కొన్ని బలహీనతలు, లోపాలు ఉన్నప్పటికీ భారతదేశ భవిష్యత్తును గూర్చి నిరుత్సాహానికి తావులేదు" అని ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం మధురలో పౌరసన్మాన సభలో ప్రసంగిస్తూ ప్రకటించారు. దేశ, అంతర్జాతీయ వ్యవహారాలలో ఇండియా అనుసరిస్తున్న నిజాయితీ విధానాలవల్ల సైనిక బలము లేకున్నా, ధనిక దేశము కాకున్నా ప్రపంచమంతటా ఇండియా మాట చెల్లుబడి అవుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశాల నిమిత్తము ప్రధాని నేడుఇక్కడికి రాగానే విమానాశ్రయములో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, స్వాగత సంఘాధ్యక్షుడు శ్రీ ఒ. వి. అలగేశన్ స్వాగత మిచ్చారు.

ప్రధాని నెహ్రూ బహిరంగసభలో ప్రసంగిస్తూ దారిద్ర్యం, ఐదుగుతనాలతో యుద్ధము చేయవలసి ఉన్న భారతదేశము తన విధానాలను, యుక్తులను చర్చించుకోడము అవసరము కాబట్టి ఎన్నికల ప్రణాళికను అందోళ ప్రత్యేకత కాకపోయినా పరిశీలించడము ముఖ్యమన్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు 14 భాషలు నేర్వాలన్న ఒక సూచనను ప్రస్తావించి శ్రీ నెహ్రూ అలా చూసుకుంటే కాంగ్రెసుకు అధ్యక్షుడు దొరకడము అసాధ్యమవుతుందనీ క్రొత్త రాష్ట్రాలు దాటిరాష్ట్రాలు పరస్పర భాషల్ని ఎక్కువగా నేర్చే రోజులు రాగలవనీ ఏమైనా ప్రజలు పరస్పరం అవగతము చేసుకోగల "హృదయ భాష" నేర్చుకోవాలనీ అన్నారు.

మీనాక్షీదేవి దర్శనం

నేడు ప్రధాని శ్రీ నెహ్రూ తన కార్యక్రమంలో లేకపోయినప్పటికీ విద్యుద్దీపాలతో అలంకరించబడిన ప్రఖ్యాత మధురమీనాక్షీ దేవ్యాలయాన్ని సందర్శించారు. ప్రజలు జయజయ ధ్వానాలతో, వాద్యస్వర సమ్మేళనంతో దేవ్యాలయం ప్రతిధ్వనించింది, దేవస్థానపు ఏనుగు గున్నలు ప్రధానికి వందనం సమర్పించాయి. శ్రీ నెహ్రూ శ్రీ మతి ఇందిరాగాంధీతో సహా మీనాక్షీ దేవిని దర్శించి హారతి నిచ్చారు; పరివట్టం స్వీకరించారు.

కార్యవర్గ సమావేశం

ప్రధాని నెహ్రూ రాగానే కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో పాల్గొని సిరియా, కాంగో, ఐక్యరాజ్యసమితి సమస్యలను సమీక్షించారు. రేపటి నుండి ప్రారంభమయ్యే ఎ. ఐ. సి. సి. సమావేశాల్లో జాతీయ సమైక్యతను గురించి (ఢిల్లీ సమావేశాల ప్రకటన ప్రాతిపదికగా), అంతర్జాతీయ పరిస్థితుల్ని గురించి రెండు అధికార తీర్మానాలను ప్రతిపాదించాలని కాంగ్రెసు కార్యవర్గము యీ సాయంత్రము నిర్ణయించింది. నేటి సమావేశములో 28 అనధికార తీర్మానాల్ని కార్యవర్గము పరిశీలించింది. వీటి అంశాలన్నీ జాతీయ సమైక్యతా తీర్మానములోనో, ఎన్నికల ప్రణాళికలోనో వ్యక్తమయ్యేవే కాబట్టి యివి ఎ. ఐ. సి. సి. పరిశీలనకు రావని తెలుస్తున్నది. రేపు పూర్తిగా ఎన్నికల ప్రణాళికపైన, ఎల్లుండి జాతీయ సమైక్యతా అంతర్జాతీయ పరిస్థితులపైన ఎ. ఐ. సి. సి. చర్చిస్తుంది.

అలీగఢ్‌లో మత కలహాలు

6 గురి మృతి: నగరంలో కర్ఫ్యూ

అలీగఢ్, అక్టో 3

నేడు అలీగఢ్‌లో మత కలహాలు ప్రజ్వరిల్లి 6 గురు చనిపోయారనీ, 48 గురు గాయపడినారనీ అనధికారికంగా తెలిసింది. నగరమంతా కర్ఫ్యూ విధించబడింది.

1 వ తేదీన యూనివర్సిటీ విద్యార్థి సంఘ ఎన్నికల సందర్భంగా కొన్ని కొట్లాటలు జరిగి ఆరుగురు గాయపడినారు' అందులో ఒకరు చనిపోయినారన్న వదంతిపై నేడీకలహాలు ప్రజ్వరిల్లినట్లు తెలుస్తున్నది. జాగ్రత్తాచర్యగా కాలేజీలు, పాఠశాలలు నేడు మూసివేయబడినాయి.

భగవద్భక్తిమంచికట్టుబాట్లను ప్రజలు అలవర్చుకోవాలి

గాంధీజయంత్యుత్సవ సభలో రాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

హైదరాబాద్, అక్టో 3

బాపూజీ జయంత్యుత్సవ సందర్భములో నిన్న సాయంత్రం బంటనగరాలలో సర్వోదయ కార్యకర్తలచే ఊరేగింపు నిర్వహించబడినది. ఊరేగింపులో పాల్గొన్న ప్రదర్శకులు మద్యనిషేధ చట్టం తెలంగాణాకు వర్తింపచేయవలసిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈఊరేగింపు ప్రదర్శనం సుల్తాన్ బజారునుంచి గాంధీభవన్ వరకు సాగించబడినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భయ శాసనసభల అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు, శ్రీ మాడపాటి హనుమంతరావు, పండిత వినాయకరావు విద్యాలంకార్ ఎం. పి, పండిత నరేంద్రజీ పాల్గొన్నారు. ఊరేగింపు ప్రారంభము కావటానికి ముందు శ్రీయుతులు ప్రభాకర్‌జీ, అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, ఉమ్మెత్తల కేశవరావు ప్రదర్శకుల నుద్దేశించి ఉపన్యసించారు. వారు చేసిన ప్రసంగాలలో ఉత్సవప్రాముఖ్యమును, మద్యనిషేధ చట్టం అమలువల్ల కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.

ఊరేగింపు అనంతరం సర్వోదయ మండలి ఆధ్వర్యాన గాంధీ భవన్‌లోని ప్రకాశం హాల్‌లో జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర గవర్నర్ శ్రీభీమసేన్ సచార్ అధ్యక్షతవహిస్తూ గాంధీజీని గురించి యే ఒకరయినా చెడుగా మాట్లాడితే వానిని దండించుటకు అందరు సంసిద్ధులౌతారని, అయితే గాంధీజీ పేరును ఉపయోగించుకొని జరిపే అక్రమాలకు ఆక్షేపణ తెలిపేవారెవరూ లేరన్నారు.

బాపూజీ దేవుడు కాడు. కేవలము ఆయనమానవుడే అయినప్పటికీ స్వీయ జీవితం తనవరకే పరిమితం చేసుకోకుండా యితరులకొరకు దానిని వినియోగించిన వ్యక్తి అని గవర్నర్ శ్రీ సచార్ పేర్కొన్నారు. సర్వోదయ ఉద్యమాన్ని గురించి ఆయన ప్రసావించి యీ ఉద్యమములో పని చేసే కార్యకర్తలు గాంధీజీ ప్రవచనాలకు ఆయన ఆశయాలకు సన్నిహితులౌతున్నారని యితర రంగాలలో పనిచేయు ఉద్యోగులు కూడ తమవిధులను నిర్వహించుటలో సర్వోదయ సూత్రాలను పాటించాలని ప్రతిఒకరూ నిజాయితీతో తన కర్తవ్యాన్ని నిర్వహించాలని హితవు చెప్పారాయన. సర్వోదయ కార్యక్రమం అమలుజరుపుటకు యెవరూ అరణ్యాలను పర్వతాలను సందర్శించనక్కరలేదనివారివారి యిండ్లలోనే వుండి వాటిని ఆచరణలో పెట్టుకోవచ్చునని ఉసిద్ధాంతాలుదేశంలోని మారుమూల ప్రచారం కావల

(చివర పేజి చూడుడు)

జాయింట్ కలెక్టర్ల అధికారాల చట్టానికి రాష్ట్రపతి ఆమోదం

హైదరాబాద్, అక్టో 3

జిల్లా కలెక్టర్ల అధికారాలలో కొన్నింటిని జాయింట్ కలెక్టర్లకు తదితర అధికారులకు దఖలు పరచుటకు వీలుగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీరూపొందించిన చట్టాన్ని రాష్ట్రపతి ఆమోదించారు.

జనరల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

నవంబర్ ఆఖరువరకు నికరపరచబడుతారని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి

(మా విలేఖరి)
హైదరాబాద్, అక్టో 3

నవంబర్ నెలాఖరుకు కాంగ్రెస్ అభ్యర్థుల లిస్టు నికరపరచబడగలదని కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి నేడిక్కడతెలిపారు. కాంగ్రెస్ కేంద్రీ ఎన్నికల కమిటీ అప్పటివరకు అభ్యర్థులనిర్ణయం పని పూర్తిచేయగలదన్నారు.

మదురై వెళ్ళుతూ బేగంపేట విమానాశ్రయములో కొద్దిసేపు ఆగిన సందర్భంలో శ్రీ శాస్త్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు పంపుతున్న పరిశీలనకు ఈ నెల 20 వ తేదీ నుండి 25 వరకు కాంగ్రెస్ కేంద్రీ ఎన్నికల కమిటీ సమావేశం కాగలదన్నారు. మహిళలకు 15 శాతము టికెట్లు యివ్వబడగలవని తెలిపారు. క్రైస్తవులు తదితర అల్పసంఖ్యాక వర్గాలవారు కాంగ్రెస్ టికెట్లకై నివేదించుకొనడంలో అర్థముంటుంది కాని బ్రాహ్మణులు, కమ్మలు, రెడ్లు అని హామీనిధ్యాన్ని కోరడం సరికాదన్నారు వీరు.

హైదరాబాద్: నెహ్రూ

ప్రధాని నెహ్రూ లాంటి వ్యక్తి దేశపు మరే ఇతర భాగంనుండికాక తమ రాష్ట్రములో స్వంత నియోజకవర్గంనుండి పోటీచేయనుండడం ఎంతవరకు సమంజసం అని ఒక పత్రికా విలేఖరి శ్రీ శాస్త్రిని ప్రశ్నించగా తమకు గూడా ఇట్టి ప్రతిపాదన వచ్చిందని పూర్వము గత జనరల్ ఎన్నికల సందర్భములో ప్రధానికి తాముఇట్టిప్రతిపాదననేచేశామన్నారు సమ్మిశ్రిత సంస్కృతిగల హైదరాబాద్ వంటి నగరం ప్రధాని నెహ్రూ పోటీచేయడానికి చాలా ఆదర్శప్రాయము-అనువైన స్థలమన్న అంశాన్ని కూడా శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అంగీకరించారు.

జాతీయ సమైక్యతా సభలు

ఢిల్లీలో జరిగిన జాతీయసమైక్యతా మహాసభల్ని ప్రస్తావించి అవి చాల ప్రాధాన్యంగలవి అపూర్వమైనవినని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. ప్రధాని నెహ్రూ తన యావత్తు కార్యక్రమాలను వెనుకకునెట్టి వాలుగు రోజులు ఈసభలలోనే గడిపారనీ. ఈ మహాసభల నిర్ణయాల్ని మధురలో కాంగ్రెసు కార్యవర్గం చర్చించవచ్చునని ఆయన తెలిపారు.

పంజాబ్ కమిషన్ సమస్య

సిక్కుల ఆరోపణలను పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వం నియమించదలిచినకమిషన్ ఎప్పుడునియమింపబడగలదన్న ప్రశ్నకు అందులో ఎవరు నియమింపబడగలరన్నప్రశ్నకు శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఇతమిత్థమైన జవాబు నివ్వలేదు. కమిషన్ కృషికి ముఖ్యంగా సాయపడవలసిన మాస్టర్ తారాసింగ్ పూర్తిగా కోలుకోవడం ముఖ్యమని ఆయన అన్నారు. మాస్టర్ తారాసింగ్ దీక్ష విరమణచేస్తూ ఢిల్లీలో కుదిరిన ఒప్పందం ఆధారంగా తాను విరమిస్తున్నట్లు చేసిన ప్రకటనను తానూ చూశానని ప్రస్తావించి శ్రీ శాస్త్రి వాగ్రూపంగా కూడా ఏమీ ఒప్పందం సంభవించలేదనీ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

సాదిఖలీ వివరణ

మధురై, అక్టో 3: కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సాదిఖలీ నేడు ఇక్కడ ప్రదేశ్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ అభ్యర్థుల జాబితాల్ని అన్నిరాష్ట్రాలనుండి అక్టోబరు ఆఖరుకు పంపుతారనీ ప్రధాని నెహ్రూ అమెరికాకువెళ్ళేముందు నవంబరులో ఐదుదినాలపాటు కేంద్రీ ఎన్నికల సంఘం సమావేశంకాగలదనీ నెహ్రూ రాక తర్వాత కూడా సమావేశాలు జరుగుతాయనీ, డిసెంబరు మొదటి భాగంలో జాబితాలు నికరపరచబడగలవనీ తెలిపారు. అయినా ఈ విషయంలో ఖండితంగా ఒకతేదీ చెప్పజాలమన్నారు. వివిధ విషయాలపై మామూలుగా ప్రతివారు వేసే 60 ప్రశ్నలు వాటి జవాబులు కేంద్రీ ఎన్నికల కమిటీ తయారు చేసిందనీ, అవి వివిధ ప్రాంతీయ భాషలలో కరపత్రాలుగా ముద్రింపబడి అందజేయబడుతాయనీ ఆయన చెప్పారు.

అభ్యర్థుల జాబితాలు బెంగాల్, గుజరాత్ రాష్ట్రాలనుండి అందాయనీ ఆంధ్రప్రదేశ్‌నుండి మూడు నాలుగు రోజులలో పంపబడుతాయనీ సాదిఖ్ అలీ విలేఖరులతో అన్నారు.

.....

సోవియట్ అణు పరీక్షలు

వాషింగ్టన్, అక్టో 3

సోవియట్ యూనియన్ నిన్న మరో అణు సాధనాన్ని వాతావరణములో ప్రేల్చి చూచింది.

దీపావళికి ముందుగా అమ్మకం

ఫ్యాషన్స్

పార్కులేన్, ఫోన్: 72258. సికింద్రాబాద్.

స్త్రీ, పురుషుల దుస్తులు మరియు అన్ని రకముల అందమైన చీరెల యొక్క,

ధరలు తగ్గించబడినవి

ఆశాభంగము కలుగకుండా అవకాశమును వినియోగించుకోండి

(A. A.)

దసరా దగ్గరకు వచ్చింది

అందుకై మీరు సన్నిద్ధులవడానికి మమ్మల్ని సహాయం చేయనీయండి

మా డ్రై క్లీనింగు డయింగ్ - డార్నింగ్

మీ కర్టెన్లు - కవర్లు - కార్పెట్లు మొదలైన

వాటికి వినూత్నశోభను చేకూరుస్తాయి

ఆఖరుక్షణంలో ఆశాభంగం పొందకుండా వెంటనే మా యే బ్రాంచ్‌కైనా తీసుకురండి.

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

లేక

క్వాలిటీ క్లీనర్స్

(A. A.)

ఘనా మంత్రివర్గంలో మార్పులు

ప్రభుత్వ పదవుల్లో గూడా

అక్రా, అక్టో 3

ఘనా మంత్రివర్గములో మార్పులను మంత్రిత్వశాఖలలోను ప్రభుత్వ ఉన్నత పదవులలోను పునర్నిర్మాణాన్ని ఘనా అధ్యక్షులు క్వామి ఎన్‌క్రుమా ప్రకటించాడు. నవ మంత్రిమండలిలోని ఆరుగురు సభ్యులు రాజీనామాను కోరిన రెండు రోజుల తరువాత ఎన్‌క్రుమా ఈ మార్పుల ప్రతిపాదించాడు.

8 సంయుక్త వారం!
శ్రీ సారథి స్టూడియోస్ వారి
కలసివుంటే
కలదు సుఖం

శా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, సూర్యకాంతం.
కమల్ ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30.
శ్రీనివాస్ - వరంగల్.
—నవయుగ విడుదల.

సీతా రాముల యితిహాస కథావస్తువు.
సంపూర్ణ రామాయణం

వసంత్ చిత్రా
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-30, 9-30.
చిత్రాడిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేడే చూడండి!
నవకేతన్స్
హమ్ దోనో

శా: దేవానంద్, నందా, దేవానంద్, సాధన, లలితాపవార్, జాగిర్‌దార్, రషీద్‌ఖాన్, లీలాచట్నీస్.
లిబర్టీ ప్రకాష్
బషీర్‌బాగ్. మంగల్‌హాట్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
అజంతా- సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

ప్లవ సం॥ భాద్రపద బహుళ పం॥ 1-14 పుష్యమి ప॥ 11-29 రా॥ ప॥ 1-58 యమ: 3 47 వరకు
(శాలివాహనశకము: 1883-7-1883)
4-10-1961 బుధవారము

"జననము జరయును మరణంబును మొదలుగఁ గలుగు దుఃఖములు లోకమునం గనుఁగొని బుధుండు మోక్షంబున కుద్యోగించు నియతిఁ బూత హృదయుఁడై."
— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

4 అక్టోబర్ 1961
బుధవారము

ప్రాయోపవేశ దీక్షల విరమణ

—(0)—

గడచిన ఆరు వారముల నుండి మన దేశప్రజలకు ఆందోళన కలిగించుచున్న ప్రాయోపవేశ దీక్షలు పవిత్రమైన గాంధీ జయంతినాటికి విరమించబడినవి. పూజ్య బాపూజీ జయంతి సమయమునకే జాతీయ సమైక్యతా సమావేశము ప్రధానిజవహర్‌లాల్ నాయకత్వమున దేశ భవిష్యత్తుకు ఉపయుక్తమైన ప్రధానమైన నిర్ణయములను కావించినది. జాతిపిత జన్మదినోత్సవమును ప్రశాంతవాతావరణములో సమధికోత్సాహముతో జరుపుకొనుటకు వీలయిన వాతావరణము పైరెండు ఘటనలచే యేర్పడినదని చెప్పవలెను.

ఇంతకుముందు అఖిలభారత జాతీయ కాంగ్రెసు మహాసభలు భావనగరమున జరుగుచున్న సందర్భముననే పంజాబీ సూబా కొరకు అకాలీనాయకుల ఆందోళన తీవ్రరూపమును దాల్చినది. అప్పుడు సంతోఖ్‌సింగ్ కొద్ది రోజులు ప్రాయోపవేశ దీక్ష పూనుట, విరమించుట జరిగినవి. అకాలీదళనాయకుల ఆందోళన స్వరూపమును గమనించినచో ఒకవిషయము సుస్పష్టము కాగలదు; కేవలము మత ప్రాతిపదికపై వారు పంజాబీసూబా నిర్మాణమును కోరుచున్నారు. భాషావిషయకముగ పరిశీలించినచో ప్రస్తుత పంజాబీరాష్ట్రము మిగత రాష్ట్రములవలెనే భాషాప్రయుక్త రాష్ట్రమనియే చెప్పవలెను. హిందువులు, సిక్కులు అత్యధిక సంఖ్యలో పంజాబీ భాషను మాట్లాడుటయే కాక పరస్పరము వివాహాది కార్యముల ద్వారా అత్యంత సన్నిహిత సంబంధములను కలిగియున్నారని విదితమగుచున్నది. ప్రధాని జవహర్‌లాల్ పదే పదే ఉద్ఘాటించినట్లు ఆర్థికముగకూడ ప్రస్తుతమున్న పంజాబ్‌రాష్ట్రము భారతదేశములోని కడమరాష్ట్రములన్నిటికంటెను సంపన్నమైన రాష్ట్రము. ఆర్థికముగా, సాంఘికముగా సువ్యవస్థితమైన ఒక సరిహద్దు రాష్ట్రమును మత మౌఢ్యము కారణముగా రెండు ముక్కలు చేయుటలోగల వివేకము యెట్టిదో తెలియజాలకున్నది! స్వాతంత్ర్యము సందర్భమున దేశవిభజన మత ప్రాతిపదికపై జరిగినపుడు పంజాబీలో జరిగిన ఘోర దురంతాలు, విషాద సంఘటనలు యింకను మరపునకురాలేదు. అప్పుడే తిరిగి మతోన్మాదులు విజృంభించి పంజాబ్‌రాష్ట్ర విభజనకు ఆందోళన కావించుట యెంతమాత్రము సమంజసముగా లేదు.

మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశ దీక్షాకాలమున కొన్ని విచిత్రమైన విషయములు స్పష్టముగ వెలుపలికి వచ్చినవి. ప్రాయోపవేశ దీక్ష ప్రారంభమున జరిగిన సంప్రదింపులలో పంజాబీసూబాకోర్కె యెంతటి అసమంజసమైనదో, అర్థరహితమైనదో, అవాంఛనీయమైనదో ప్రధాని స్పష్టపరచినారు. అకాలీ నాయకులు పంజాబ్‌లో సిక్కులకు అన్యాయము జరుగుచున్నదని, విచక్షణచూప బడుతున్నదని చేసిన ఆరోపణలను విచారించి పరిస్థితులను చక్కబరుచుటకు ఉన్నతాధికార సంఘము నొకదానిని నియమించుటకు ప్రధాని అంగీకరించినారు. పార్లమెంటు ఉభయ సభలలోను పంజాబీసూబా ఆందోళనను గురించిన ప్రస్తావన వచ్చినపుడు ప్రధాని ప్రకటించిన అభిప్రాయాలకు సభ్యులనుండి దాదాపు ఏకగ్రీవ సమ్మతి లభించినది. పంజాబ్‌రాష్ట్ర శాసనసభలోను, పంజాబ్ ప్రజలలోను అకాలీలకోర్కెకు యేమాత్రమును బలము లభించుటలేదు. కాని అకాలీ నాయకులకు ముఖ్యముగా మాస్టర్ తారాసింగ్‌కు యీ వాస్తవ పరిస్థితులను గమనించు టపిక ఉన్నట్లు తోచుటలేదు. ప్రాయోపవేశదీక్షా సందర్భమున తారాసింగ్ పంజాబీ సూబా సమస్యను పరిష్కరించుటకు ఐక్యరాజ్యసమితి జోక్యమును కోరుట, బ్రిటన్ తదితర విదేశాల సహాయమును అర్థించుట భారత ప్రజలందరికి మిక్కిలి ఆశ్చర్యమును కలిగించినది. దేశ సమైక్యతకు, సార్వభౌమాధికారమునకు విఘాతము కలిగించు చర్యలను మతోన్మాదము ప్రేరేపించునను సంశయము దృఢముగా ప్రజలలో యేర్పడినది. ఉన్నతాధికార సంఘమును నియమించు విషయములోను తారాసింగ్ పెట్టిన షరతులు ప్రజాస్వామిక వ్యవస్థలో యేమాత్రము ఆచరణయోగ్యమైనవి కావు. ప్రజాస్వామిక వ్యవస్థలో సమస్యలు ప్రాయోపవేశ దీక్షల ద్వారా, ఆందోళనాత్మకమైనఉద్యమముల ద్వారాపరిష్కరించబడవు. ప్రధాని నెహ్రూ వక్కాణించినట్లు రాజకీయఉద్దేశములకొరకుప్రాయోపవేశ దీక్షలు పూనుట సవ్యమైన విషయముకాదు. ఈ సత్యములను అకాలీలు గమనించుట శ్రేయస్కరము.

తారాసింగ్, సూర్యదేవుల ప్రాయోపవేశ దీక్షలు విరమించబడుట సంతోషకరము. ప్రధాని శ్రీ జవహర్‌లాల్ ప్రతిపాదించిన పరిష్కార పద్ధతిని అకాలీనాయకులు కొంత ఆలస్యముగానైనను గ్రహించినందులకు అభినందనీయులు. ప్రధానిపేర్కొన్నట్లు సిక్కులు, హిందువులు సమైక్యముగా జీవించినపుడే పంజాబ్‌కు భవిష్యత్తుగలదు. ఈ విషయమును వారు గుర్తించగలరని ఆశించుచున్నాము.

బిహార్‌లో 5104 కలరా మరణాలు

పాట్నా, అక్టో 3

గత నాలుగు మాసాలలో కలరా వల్ల బిహార్‌లో 5104 గురు మరణించారని యిచటికి అధికారిక్యా సమాచారమందింది.

సెప్టెంబర్ 13 నుంచి 28 వరకు పాట్నా, గయ, భాగల్పూర్, పాలమౌ జిల్లాలలో 177 గురు మరణించారు.

రేడియో ధార్మిక ధూళిపట్ల పలుదేశాల ఆందోళన

వాషింగ్‌టన్, అక్టోబర్ 3

రేడియో ధార్మికధూళి ఉత్పన్నమవుతూండడముపట్ల పలు దేశాలు ఇంకాఆందోళన పడుతూనేఉన్నాయి.

సోవియట్ అణ్వాయుధ పరీక్షల మూలముగా వాతావరణము ముందెన్నడూ లేనంతగా రేడియో ధార్మిక ధూళితో కలుషితమై రిపార్డు స్థాయిలకు వచ్చిందని ఏథెన్సులోని గ్రీక్ అణుశక్తి సంఘమువారు తెలుపుతున్నారు.

అట్టావాలోని కెనడా పార్లమెంటులో ఆరోగ్యశాఖామంత్రి డెడ్లస్. మాంటియెత్ ఉపన్యసిస్తూ, వాతావరణములో రేడియో ధార్మిక లక్షణం బాగా హెచ్చినట్లు సెప్టెంబరు 11-17 తేదీల మధ్యవారంలో కెనడా వాతావరణాలయాలు కనిపెట్టాయి.

"ఇంతవరకు హెచ్చిన రేడియో ధార్మిక ధూళివల్ల ప్రజారోగ్యానికి తక్షణ ప్రమాదమేదీలేదుగాని ఇది ఇంకా పెరిగి చాలాకాలము అలాగే ఉన్నట్లైతే మాత్రం ఆరోగ్యప్రమాదము సంభవించవచ్చు" అని ఆయన పార్లమెంటులో చెప్పారు.

రేడియో ధార్మికధూళి హెచ్చుగా పడుతున్నట్టు కొరియన్ రిపబ్లిక్ తెల్పుతున్నది.

కొరియన్ రిపబ్లిక్ పరమాణుశక్తి సంఘమువారు "గతములో వర్షాలు కురిసినప్పుడు కనిపించిన రేడియో ధార్మికధూళికి అయిదురెట్లు మొదలు 15 రెట్ల వరకు ఆధూళి బుధవారము రాత్రి కురిసిన వర్షంలో కనిపించింది" అని ప్రకటించారు.

వర్షపునీళ్లు త్రాగవద్దని కొరియన్ పరమాణుశక్తి సంఘమువారు ప్రజలను హెచ్చరించారు.

గురువారమువాడు టోకియోలో పడిన వర్షములో మామూలుకంటె అయిదింతలు రేడియో ధార్మికశక్తి ఉంది.

ప్రఖ్యాత టోకియో దినపత్రిక "అసాహి" ఇలా వ్రాసింది:

"రష్యా ఇప్పటికప్పుడే 15 అణ్వాయుధ పాటవ పరీక్షలు జరిపింది; తన దగ్గరున్న అన్నిరకాల యాటంబాంబులను అది పరీక్షించదలచినట్లు దాఖలాలు కనిపిస్తున్నాయి."

"ఇప్పటికెక్కడనుచూస్తే జపానులో "మారణధూళి" అంతకంతకు హెచ్చుతుంది. రష్యన్ ప్రజలు దీనిని గురించి ఏమీ ఆలోచించరా? సోవియట్ అణ్వాయుధ పరీక్షల గురించి వారి కేమి తెలియదా? లేక తెలిసినప్పటికి తమ ప్రభుత్వానికి అసమ్మతి తెలుపలేరా?"

—...

తజికిస్తాన్‌లో ప్రాచీన బౌద్ధ ఆరామం

మాస్కో, అక్టో 3

సోవియట్ శాస్త్రజ్ఞులు తజికిస్తాన్‌లో ఒకప్రాచీన బౌద్ధఆరామాన్ని కనుగొన్నారు. ఇప్పుడున్న కుర్గన్‌త్యూబే పట్టణానికి సమీపంలో పూర్వం ఉండిన అర్జినాతెపా గ్రామమువద్ద కొండను తవ్వగా అనేక కట్టడాలు బయటపడ్డాయి.

ఈ కట్టడాలు మధ్య ఆసియా ప్రజలకు భారత ప్రజలతోనూ చైనా ప్రజలతోనూ గల ప్రాచీన సంబంధాల గురించి కొత్త విషయాలను వెల్లడిస్తున్నాయి.

ఒక కట్టడములో రెండు పెద్ద గదులు, ఒక వరండా, ఒక ప్రార్థన మందిరము వున్నాయి. అక్కడి కొన్ని కుడ్యచిత్రాల అవశేషాలు, బుద్ధుని శిల్పాలువున్నాయి.

ప్రధాన ఆలయ భవనానికి చుట్టూ నివాస గృహాలు, శాలలు వున్నాయి. కొన్ని కుండపెంకులు, గాజు వస్తువుల తునకలు అక్కడ దొరికాయి.

ఇక్కడ లభించిన సాగ్డియన్, తెహరిస్తానియను నాణేలు, యీ ఆరామం క్రీ. శ. 8 వ శతాబ్దములో కూలిపోయిందని భావించడానికి వీలు కలిగిస్తున్నాయి.

ప్రముఖ చైనీస్ యాత్రికులు, ముఖ్యముగా హుయాన్‌త్సాంగ్, చైనా నుండి భారతదేశానికి వెళ్ళినప్పుడు తమ జ్ఞాపకాలను గ్రంథస్థము చేస్తూ తెహరిస్తాన్ (యిప్పటి దక్షిణ తజికిస్తాన్)లోని బౌద్ధఆరామాలను సందర్శించినట్లు వ్రాశారు. ఇప్పుడు బయలుపడిన శిథిలాలు యీ వ్రాతలను ధ్రువీకరిస్తున్నాయి.

—.—

వెస్టు ఇండీస్‌ను పర్యటించు క్రికెటుజట్టుకు గులాం అహమద్ నాయకత్వం

మద్రాసు, అక్టో 3

వచ్చే సంవత్సరారంభములో వెస్టు ఇండీస్ పర్యటనకు వెళుతున్న భారతీయ క్రికెట్ జట్టునకు హైదరాబాద్‌కు చెందిన గులాంఅహమద్ నాయకత్వం వహిస్తాడు. ఈ విషయమై ఇచట జరిగిన క్రికెట్ కంట్రోలు బోర్డు సమావేశంలో నిర్ణయము గైకొనబడింది.

అగ్గిపెట్టెల తయారీలో వెదురు వాడకం

లఘుపరిశ్రమలకు సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, అక్టో 3

కుటీర పారిశ్రామిక రంగంలోని అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలను వెదురు వాడవలసిందని మరింత ప్రోత్సహించేందుకుగాను వాటిపై విధించే సుంకాన్ని 50 పుల్లలున్న గోసును అగ్గిపెట్టెలకు 25 నయాపైసల చొప్పున 41 అగ్గిపుల్లలున్న గోసును అగ్గిపెట్టెలకు 20 నయాపైసల చొప్పున తగ్గించాలని భారతప్రభుత్వము యిప్పుడు నిర్ణయించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదాయ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఈ కొత్త సుంకము రేటు అక్టోబరు 1 వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. పాలుపరి ఉత్పత్తి పరిమితుల అగ్గిపెట్టెలకు మించని ఫ్యాక్టరీలకు మాత్రమే యిది వర్తిస్తుందని కూడా అందులో వుంది.

—.—

చెత్తనుఎరువుగామార్చే యంత్రం

లండన్, అక్టోబర్ 3

చెత్తడబ్బాలలోని చెత్తాచెదారాన్ని ఉపయోగకరమయిన వ్యవసాయపు ఎరువుగా మార్చే యంత్రాన్నొకదాన్ని బ్రిస్టల్‌లో నిర్మింపనున్నారు. 150 వేల పౌనులు ఖరీదుచేసే ఈయంత్రం రోజుకు 120 టన్నులచెత్తను ఎరువుగా మార్చుతుంది. (ప్రెస్)

—.—

డేంజర్ ప్రాట్ ఆత్మహత్య

బ్లోమ్‌ఫోంటెన్, అక్టోబరు 3

గత పంచవర్షము దక్షిణాఫ్రికా ప్రధానిడాక్టరు హెండ్రిక్ వెర్వోర్డును హత్య చేయప్రయత్నించిన డేవిడ్ వెర్స్‌ఫోర్డ్డుప్రాట్ ఇక్కడ ఒకమానసిక చికిత్సా కేంద్రములో ఆత్మహత్య చేసుకున్నాడు.

...—

భారత వరదబాధితులకు 1000 పౌండ్ల సేకరణ

లండన్, అక్టోబర్ 3

లండన్‌లో భారత వరదబాధితుల సహాయతా సంఘం దాదాపు 1000 పౌండ్లు సేకరించింది ఈసంఘం ఒక మాసంత్రమే ప్రారంభించబడింది.

—.—

ఇండియా - చైనా సరిహద్దు సమస్య సారస్వతం

హైదరాబాదు, అక్టో 3

ఇండియా-చైనా సరిహద్దు సమస్య గురించి పెకింగ్‌లోని విదేశీ భాషల ప్రెస్సు ప్రచురించిన బుక్‌లెట్ ప్రతులను స్వాధీనపరచుకొన్నట్లు మద్రాసు ప్రభుత్వంచేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించబడినది.

.....

చీలకలగూడాలో పారిశుద్ధ్యదినోత్సవం

మేయర్ ప్రభృతుల ఆధ్వర్యాన

సికింద్రాబాదు, అక్టో 3

పారిశుద్ధ్య దినోత్సవ సందర్భంలో చీలకలగూడా ప్రాంతంలో నిన్న ఉదయము నిర్వహించబడ్డ కార్యక్రమములో మేయర్ శ్రీరామమూర్తి నాయుడు, సికింద్రాబాదు ప్రాంతానికి చెందిన కార్పొరేషన్ సభ్యులలో చాలమంది పాల్గొన్నారు. వారు ఆ ప్రాంతంలోని మురికికాలువలను శుభ్రపరచుటలో శ్రద్ధతీసుకొన్నారు. మురుగు కాలువల పనిని మేయర్ ప్రారంభించి అనంతరం బాపూజీ విగ్రహాన్ని పూలమాలతో అలంకరించారు.

—.—

కులమతసంకుచితత్వాల నిర్మూలించాలి

ప్రజలకు ప్రధాని నెహ్రూ అపీల్

చండీఘర్, అక్టోబరు 3

కులమత ప్రాంతీయభాషా సంకుచితత్వాలను ప్రజలు పూర్తిగా ఎదుర్కొని జాతీయ సమైక్యతను సాధించాలని నిన్న ప్రధాని నెహ్రూ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

భారతదేశాన్ని బలహీనంచేసే ఈ అడ్డుగోడలు బలహీనమైకూలిపోవాలని ఆకాంక్షించారని దీనిని పూర్తిగానిర్మూలించి వేయాలని పిలుపునిచ్చారు.

ఢిల్లీలో నాలుగురోజులపాటు జరిగిన జాతీయ సమైక్యతా సభలు ఈ సమస్యను ఎదుర్కొని జాతీయ సమైక్యతను ప్రజలలో ఐక్యతా భావాన్ని ఎలాసాగించాలో మార్గాన్ని చూపాయని అన్నారు.

ఇక్కడ ప్రధాని నెహ్రూ పంజాబ్‌రావ్ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు.

తుంగభద్ర హైలెవెల్ కాలువపనిపైసత్వరకృషి

కమ్యూనిస్టు ప్రతినిధివర్గానికి ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, అక్టోబర్ 3

అనంతపురం జిల్లాలోని ఖామపీడితులకు ఉపాధికల్పనకుగాను తుంగభద్ర హైలెవెల్ కాలువపని త్వరపరుపబడుతుందని ఆ ప్రాంతానికి పరిసరాలనుండి నల్లమలకొండల నుండి నీళ్ళుగ్రామం తరలించబడుతుందని ఈ మధ్యముఖ్యమంత్రి శ్రీడి. సంజీవయ్య తనను కలిసిన కమ్యూనిస్టు ప్రతినిధి వర్గానికి తెలియజేశారు. గంజికేంద్రాలు ఏర్పరచాలన్న ప్రతిపాదన వాయన నిరాకరించారు. ఖామప్రాంతాల్లో బావులను లోతుచేయడానికి విద్యుద్యంత్రాలను సప్లయిచేసేందుకు కూడా ముఖ్యమంత్రి ఆమోదించినట్లు తెలుస్తున్నది.

అక్టోబరు మధ్యప్రాంతంలో ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాలో పర్యటనకు తలపెట్టారు.

కమ్యూనిస్టు ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం అందజేసినప్పుడు జరిగిన చర్చల్లో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, రిసెన్యూలోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు కూడా పాల్గొన్నారు.

—.—

బేతంపూడి, జమ్మవరం

పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైదరాబాద్, అక్టోబరు 3

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని బేతంపూడి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. వి. నర్సింహారావును 1961 అక్టోబరు 5 వ తేదీన అర్హత పదవి నుండి తొలగించినట్టుగా స్థానికస్వపరిపాలనశాఖ డైరెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

నెల్లూరుజిల్లా ఆత్మకూరుతాలూకా జమ్మవరం పంచాయతీ అధ్యక్షురాలు శ్రీమతి పొట్టి సుబ్బరత్నమ్మను 10-10-1961నుండి అర్హతపదవినుండి తొలగిస్తూ స్థానిక స్వపరిపాలన శాఖ డైరెక్టరు ఉత్తర్వు చేశారు. .....

డా॥ బాలిగాకు రష్యా గౌరవపతకం

న్యూఢిల్లీ, అక్టోబరు 3

రష్యావైద్యశాస్త్ర అకాడమీ విక్టర్ స్కీపతకము బొంబాయి ప్రసిద్ధ సర్జన్ డా॥ బాలిగాకు బహూకరించబడింది. ఈపతకం ప్రసిద్ధ సర్జన్లకు ప్రతియేటాబహూకరించబడుతుంది. అకాడమీ వజ్ఞాన భారతదేశంలోని రష్యా రాయబారి పతకాన్ని డా॥ బాలిగాకు అందజేశారు.

—.—

రక్తపరిశోధనకు కొత్తపరికరం

మాస్కో, అక్టోబరు 3

శరీరములోకి సెత్తును ఎక్కించేముందు డాక్టరు సెత్తును గడ్డకట్టే క్రమాన్ని నిర్ణయించాలి. సెత్తును గడ్డకట్టే క్రమాన్ని ఒక గ్రాఫులో తెలిపే కొత్తపరికరాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు రూపొందించారు. హృదోగులపైన తదితరరోగులపైన పరిశోధనలు సాగించడానికికూడా యీ పరికరము చాల ఉపయోగపడుతుంది. ...—

ఎలిజబత్‌విల్‌లోని సమితిసైన్యం

ఎలిజబత్‌విల్, అక్టోబరు 3

సమితి ఎలిజబత్‌విల్‌లోని రెండు చోట్లనుండి సైన్యాన్ని ఉపసంహరించుచున్నదని తెలిసింది. ఆ రెండుచోట్ల సైనిక అవసరమేమీలేదట.

.....

నాగవిదర్భ ఆందోళన సమితి

డాక్టర్ అణే ప్రచారం

అలోలా, అక్టోబరు 3

వచ్చే జనరల్ ఎన్నికలలో నాగవిదర్భ ఆందోళన సమితి నిలబెట్టే అభ్యర్థులకే ఓట్లువేసి గెలిపించాలని విదర్భ ప్రజలకు డాక్టర్ ఎమ్. ఎస్. అణే ఎం.పి అపీల్ చేశారు. ఈ సమితి ప్రత్యేక విదర్భ రాష్ట్రాన్ని కోరుతున్నది.

అకోలాజిల్లా నాగవిదర్భ మహాసభలో ప్రసంగిస్తూ వీరు కొందరు స్వార్థపరులవల్ల ప్రత్యేక విదర్భ రాష్ట్రం రాకుండా ఆగిపోయిందని ఇప్పుడు ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా దానిని సాధించుకొనడానికి ఆయత్నం కావాలని తెలిపారు.

—...

సూడాన్‌కు టోక్యో రాయబారి

ఖర్టూం, అక్టోబరు 3 (ఎ.ఎ ఎన్ ఎస్)

జపాన్‌లో ఒక రెసిడెంట్ రాయబారిని సూడాన్ కల్పియంటుందని సూడాన్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ఒప్పుకున్నది.

.....

చైనా రిపబ్లికుకు అభినందనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

చైనాప్రజారిపబ్లిక్ అవతరణ వార్షికోత్సవ సందర్భముగా భారత రాష్ట్రపతి ప్రధానమంత్రి వరుసగా చైనా ప్రజారిపబ్లిక్ అధ్యక్షుడికి, ప్రధాన మంత్రికి అభినందనసందేశాలుపంపారు.

సహకార గృహనిర్మాణ సంఘాలకు సహాయం

జాతీయ భవన నిర్మాణ సంస్థ సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

భారతదేశంలో సహకార గృహనిర్మాణ ఉద్యమానికి నిరంతర తోడ్పాటు చేకూరేందుకు ముందు ప్రతిరాష్ట్రంలోనూ గృహనిర్మాణ సహకార సంఘాల సమాఖ్యను నెలకొల్పాలనీ, తర్వాత జాతీయస్థాయిలో ఒక సమాఖ్యను నెలకొల్పాలనీ, ఆ ఉద్యమం స్వయంకృషితోనూ, స్వచ్ఛంద కృషితోనూ అభివృద్ధిచెందేట్లు చేయాలన్నది సహకార గృహనిర్మాణ సంస్థలకు సంబంధించిన గోష్ఠిచేసిన ముఖ్య సిఫార్సులలో ఒకటి. ఈ గోష్ఠిమూడు రోజులపాటు జరిగింది.

కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాల మంత్రి శ్రీ జెజవాడ గోపాలరెడ్డి యీ గోష్ఠిని ప్రారంభించారు. కేంద్ర సమాజ వికాస సహకార మంత్రి శ్రీ యస్. కె. డె, కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాలశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా, విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్, ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంస్థ ఎగ్జిక్యూటివు కార్యదర్శి శ్రీ యు. నియన్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, సహకార సంస్థల ప్రతినిధులు, ఇంజనీర్లు, వాస్తుశాస్త్రజ్ఞులు, ఆర్థిక వేత్తలు, పాలకోద్యోగులు, సాంఘిక కార్యకర్తలు, అనేకమంది విదేశ ప్రతినిధులు యిందులో పాల్గొన్నారు. ఈ గోష్ఠి చేసిన సిఫార్సులను వాటిని తరగతుల క్రింద వర్గీకరించవచ్చును.

సహకార గృహనిర్మాణ సంఘాల విధానాలు, పాటించే సూత్రాలూ, వ్యవస్థానిర్మాణంస్వయం సహాయం, నగర గ్రామప్రాంతాలలో చవుకఇళ్ళ నిర్మాణానికి సంబంధించిన యీ విషయాలున్నవి.

తృతీయ ప్రణాళికలో చేర్చబడిన కార్యక్రమాలకు లోబడి సహకార గృహనిర్మాణ సంఘాలను ప్రోత్సహించడానికి అవకాశమున్నదన్నది ఈ గోష్ఠిచేసిన సిఫార్సులలో ఒకటి. అందువల్ల నగర ప్రాంతాలలోనూ, గ్రామ ప్రాంతాలలోనూ సహకార గృహనిర్మాణ సంఘాలను మరింతగా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. పారిశ్రామిక గృహనిర్మాణ పథకం, మధ్యతరగతి, స్వల్పాదాయవర్గాల గృహనిర్మాణం, మురికివాడల నిర్మూలనం, గ్రామ ప్రాంతాలలో గృహనిర్మాణ కలాపాలు సహకార రంగంలో నిర్వహించడానికి ఎక్కువఅవకాశమున్నదన్నది మరొక సిఫార్సు.

సహకార సంస్థలకులాభాలానించని ప్రాతిపదికపై గృహనిర్మాణానికి విడివ్యక్తులకిచ్చే దానికంటె ఉదారంగా ఆర్థిక సహాయం చేయాలని కూడా సిఫార్సు చేశారు.

రాష్ట్రాలలో యిప్పుడులేనిచోట్ల అపెక్సు సహకార గృహనిర్మాణ ఆర్థిక సహాయసంఘాలను కూడా నెలకొల్పాలన్నారు.

...—

జోర్డాన్‌లో మొదటి జనాభా లెక్కలు

అమ్మాన్, అక్టోబరు 3 (ఎ ఎ ఎన్.ఎస్)

అక్టోబరు 28 వ తారీఖున జోర్డాన్‌లో ప్రథమంగా జనాభా లెక్కలు ప్రారంభమవుతాయి. 21 రోజులు గడచిన తరవాత యీ పనంతాపూర్తి అయితరవాత సేకరించిన విషయాన్ని పరిచూచుకొనేందుకు ఒక విధమైన స్థిరత కలుగజేస్తారు.

ఈ కార్యక్రమంలో 2,000ల మంది జనాభా ఉద్యోగులు, 200 మంది కంట్రోలర్లుపాలుగొంటారు అమెరికన్ ఆపరేషన్స్ మిషన్‌వారు ఈ పనికుపయోగపడేలెక్కలయంత్రాలనిచ్చారు. ఈ జనాభా ఫలితాలు వచ్చేపదేండ్లల్లో జనాభా పెరుగుదల విషయంలో లాంటి పరిస్థితులేర్పడగలవో సూచించేందుకుపకరిస్తాయి. అభివృద్ధి కార్యక్రమాలకు, అనేక సౌకర్యాలు కలుగజేసేందుకు దేశానికెంతవరకు అవసరాలున్నవో అనేవిషయాలను తెలియజేసేందుకు యీ లెక్కలు పనికి వస్తాయి.

ఈ జనాభా ప్రజల సాంఘిక, సాంస్కృతిక, ఆరోగ్య, విద్యా విషయక రంగాలలోని సంపూర్ణ జీవిత చిత్రణ చేస్తుంది.

—.—

కాంగోకు 6 భారతవిమానాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

సమితి కోరిక ప్రకారం భారతదేశము 6 జాన్ బెర్రా విమానాలను త్వరలో అంపమన్నట్లు తెలియుచున్నది. ఈ విమానాల ఉపయోగ వివరాలను రూపొందించిన వెంటనే కాంగోకు అంపమన్నట్లు తెలియుచున్నది.

ఇంటిని వెంటాడే నారీ పిశాచం!

వాటింగ్‌హాం, అక్టో 3 (రెఫెన్)

ఇక్కడ వుడ్‌బారో రోడ్‌లోని అనేక గృహాలుగల ఒక పెద్ద మేడలో నివసించేవాళ్ళంతా భయపడుతున్నారు. రాత్రిళ్ళు నల్లని వెంట్రుకలను జడగా వేసికొని ఒక యువతి యీ యింటిచుట్టూ తిరుగుతున్నదని వాళ్ళన్నారు. ఈ పిశాచం కేవలం ఆడవాళ్ళకూ పసిపిల్లలకు మాత్రమే కనిపిస్తుంది. ఈ పిశాచం తాను కలుసుకొనే వ్యక్తులవైపూ, సొరుగులమీద ఉండే వస్తువులవైపూ జాలిగొలిపే లాగున చేతులు చాస్తుంది. దీనిలో కొంత మాతృత్వంకూడా కనిపిస్తుంది. రాత్రిళ్ళు పసిపిల్లలతో ఆడుకుంటుంది. ఒక స్త్రీ తన భర్తతోకూడా టెలివిజన్ కార్యక్రమం వింటున్నప్పుడీపిశాచి వాళ్ళ పిల్లల వడక గది వైపు కదిలిపోవడం చూచింది. ఈపిశాచి నాపేరుకు ఆస్త్రీలేచింది కాని అదే గదిలో ఉండే ఆమెభర్తకేమీ కనిపించలేదు. ఒక భర్త "మేమేమీ చూడలేదు కాని మమ్మల్నెవరో కనిపెడుతున్నట్లు మేము భావిస్తున్నాం" అన్నాడు. చాలా యేండ్లక్రితం అయింట్లో వల్లని వెంట్రుకలతో జడగలయువతి అక్కడ ఆత్మహత్య చేసుకున్నది. ఆ యింటి పైనలే యీ అంతస్తులన్నీ కట్టారు.

.....

"జాతక కథలు" కృతి సమర్పణ

గుంటూరు, అక్టో 3

సాహితీ సమితి యాజమాన్యాన జరిగిన సభలో శ్రీ శివశంకరస్వామి రచించిన "జాతక కథలు" అనుగ్రంథాన్ని డాక్టరు ఆమంచర్ల శేషాచలపతి రావుగారికి కృతి ఇవ్వటం జరిగింది.

శ్రీయుతులు మొక్కపాటి నరసింహశాస్త్రి, నోరి నరసింహశాస్త్రి, ఓరుగంటి నీలకంఠశాస్త్రి ప్రభృతులు స్వామిగారికవితాప్రాభవాన్ని గూర్చి ప్రస్తుతించారు.

శ్రీ దాసేపల్లి రామబ్రహ్మం మృతి

గత 25 సంవత్సరాలుగా పంచాంగాలను వ్రాస్తున్న ప్రముఖ జ్యోతిష, వాస్తుశాస్త్రజ్ఞులు శ్రీదాసేపల్లి రామబ్రహ్మం తమ

సీత

శ్రీ యద్దనపూడి కె. కె. రావు

చిరంజీవిని సౌభాగ్యవతి సీతకు—

రాజు ఆశీర్వచనములు. ఉభయ కుశలోపరి. భళంచు నలవికాని నీ హృదయభారాన్ని మోసుకొచ్చిన నీ పదిపేజీల వుత్తరం పదిరోజుల క్రింటట సక్రమంగా చేరింది నాకు. అంతా బాధ. నా హృదయం ద్రవించింది. నా బాధలుకూడ కొద్దిగా నివేదించుకోనీ నీకు. జవాబులోని జాప్యానికి మన్నిస్తావని ఆశిస్తున్నాను.

ఈ నవనాగ్యవయ విశాల సృష్టిలో ప్రతి చిత్రం చిత్రతమైంది. ఎవరి కొరకో తెలుసా? నాకోసం. ఈ అకంత విశ్వంలోని ప్రతి చలనం ఎవరికొరకు చలిస్తోందో తెప్పమంటావా! నాకొరకు. నాలో ద్వైతన్యాన్ని కలిగించి నన్ను నైతన్య మూర్తినిచేసి నాలో వుత్తేజాన్ని ఉద్రేకాన్ని నా కలంలో జీవాన్ని పోసి నన్ను మనిషినిచేసి ఆహార్నిశాలు నీకై నీరాకకై కళ్ళు కాయలు కాచేలా ఎదురు తెన్నులు చూచేటట్లు చేస్తున్న నీమూర్తి ఎవరికొరకు సృష్టించబడిందో తెలుసా? నాకోసం! ఇది శాస్త్ర నీవు మరచిపోయావంటే హుళక్కి అవుతుంది అంతా. నా బ్రతుకు వేరుబాటలు వెతుకుతుంది. తెల్లని మల్లెల మాలలు, చల్లని వెన్నెల సోనలు సూరయ్య వేడి కిరణాలకు వేడెక్కి మితిమీరి వేడి సెగలు నెద జిమ్ముతాయి. గులాబీలు పూయనే పూయవు. గుళ్ళో గంటలు మోగవు. నోరులేని దేవునికి నైవేద్యాల ప్రసక్తే వుండదు. అసలు దేవుడేమిటి? దేవతార్చనేమిటి? నివేదించటానికి ఏమైనా వుంటేగా నైవేద్యప్రసక్తి. నీవే లేకపోతే ఏమీ వుండదు. ఏమైనావుంది అంటే అది శూన్యం. అసలీ మిథ్యా ప్రపంచంలో ఏముంది చెప్పు. నీవు-నేను మనిద్దరం. అదికూడ ప్రస్తుతం. ఇప్పుడు మాత్రం ఈ క్షణాన మాత్రం ఇంతకుముందు మనిద్దరం ఎవరంటావ్? గత జన్మలో వున్నామా? ఇలాగే వున్నామా? కలనే వున్నామా? ఐతే మరి ముందుగతో! అప్పుడు ఇలాగే వుంటామా! ఎక్కడుందా నమ్మకం. ఎనకంటికి నాయుడుబావ ఏమన్నాడో విన్నావా? "ఎనక జన్మములో మనమెవరమే ఎంకి" అని అన్నాడు. ఎంకి సిగ్గొచ్చి నవ్విందట. నీవు నవ్వుతున్నావుకదూ! నాకు తెలుసు నీవు నవ్వుతావు. ఈ సంచదారలాంటి పిచ్చిబావ కబుర్లు వింటూంటే నీకు నవ్వువస్తుంది, రాదు మరి వస్తుందిలే.

సీతా మొన్నీమధ్యన ఏం జరిగిందో వ్రాయనా, నేను చాలా దూరంగా వున్నాగదానని, చూచి పోదామని అన్నయ్యవచ్చి వెళ్ళాడు. వున్న నాల్గురోజులు కులాసాగా గడిచిపోయింది కాలం. కాని, వాణ్ణి తీరాకై లెక్కించి ఇంటికి వచ్చాక నేవడ్డ ఆ వేదన ఇంత అంత కాదనుకో. అసలే విశాలమైన మాఇల్లు స్టేషనునుండి వొంటరిగా తిరిగి వచ్చిన నన్నుచూచి బావురుమంది. మంచాలు, కుర్చీలు బోసిపోయినయ్. "ఏం చేయను పంచక తప్పలేదు" అన్న. ఏమిటో ఇదంతా ఆలోచిస్తూంటే చాల తమాషాగా వుంటుంది. ఏమిటి సంబంధం? ఋణానుబంధమో! రక్తసంబంధమో! ఈ సంబంధాల అనుబంధాలకి మూలకారణం యెవరు? నిర్వికారుడైన భగవంతుడా? అతడెన్నడూ నాకు కనిపించనేలేదే. "ఇందు గలడందు లేడని సందేహము వలద"ని దేహమున్న ప్రతి ఒక్కానికి భగవానుని దర్శన మిప్పించిన ప్రజ్ఞాడు ఈ జగన్నాటక సూత్రధారుని భావ్యకాదుడా? ఏమిటో అంతా అయోమయం. అగమ్యగోచరం. ఈ నిత్యచైతన్యమైన సృష్టిఅంతా ఒక్కసారి స్తంభించిపోతే ఏ చరమాణువులో మహాస్థాణువై ప్రపంచపరిధిమీదికి పునాది ఐతే ప్రపంచ యూహంమన్నీ వస్తే సకల చరాచరమైన ఈ బ్రహ్మాండం బ్రద్దలైపోతే సర్వనాశనవాంఛ సర్వనాశనమైపోతే అబ్బ! యెంత బాగుంటుంది సీతా! ఎంత బాగుంటుంది! ఎంతైనా బాగుంటుంది. ఈ సంబంధాలు అనుబంధాలు లిప్తకాలములో సడలిపోతాయి. అంతా కాలవాహినిలో కలిసిపోతాయి. సర్వమానవ విశ్వాసానికి నాంది పలుకుంది. నీవుండవు, నేనుండను, నాయనుబావ, ఎంకిపిల్ల ఎవరూ వుండరు. పాంచభౌతిక నిర్మితాలైన ప్రతిసిసర పంచభూతాలలో విలీనమైపోతుంది. ఇలా జరగాలంటావా సీతా! వద్దు సీతా వద్దు. సర్వమంగళ ప్రదాత సర్వేశ్వరుని సత్సంకల్పానికి అంతరాయం కలుగవద్దు. అంతా ఇలాగే వుండాలి. ఎప్పుడూ ఇలాగే వుండాలి. సర్వేజనో సుఖినో భవంతు!

నా వేదాంతంతో నీకు తలనొప్పి వచ్చిందిగదూ? నాపిచ్చి వేదాంతం కట్టిపెట్టి బాహ్య ప్రపంచాన్ని గూర్చి ఇంకో ఆలోచిద్దాం. ఇప్పటి నా స్థితి ఒక్క వాక్యంలో వ్రాయనా! తియ్యటి మధుర స్మృతులు వెనుకకు పరుగిడుతూంటే వేప చిగురు చిరు చేదులాంటి వెగటు ఆపస్మృతులు వెంటాడుతూంటే బలీయమైన ఈ రెండు చక్రాల నడుమ నలిగిపోతున్న సామాన్య వ్యక్తి స్థితి తే సరిగా ఇప్పటి నా స్థితి. అతివాహీరుని గా వుండి ఆనంద డోలికలలో ఊగులాడుతున్నానని, ఆనంద తరంగాలపై తేలియాడుతున్నానని ఆనందపు పొరలిండ్లలో దోబూచులాడుతున్నానని, అసలు నేను ఆనందమయుడ్నని, అనుకుంటున్నానుకదూ! కాదు! అదంతా నీభ్రమ. నీమెల్లో ఎవరో వుచ్చు బిగించి, బంగారు సంకెళ్ళు తగిలిస్తే, దారంతెగిన గాలిపటంలా ఏ గాలి ఎటువీస్తే అటల్లా కొట్టుకపోతున్నాను ఈ విశాల గగనసీమల్లో నేను. గమ్య మేమిటో తెలియదు. ఇలా పరుగెత్తి పరుగెత్తి ఎప్పుడు ఎక్కడ ఆగిపోతానో గోచరించడంలేదు. అన్నట్లు మరచాను. నిన్నుగూర్చి నా వృత్తంలో ముచ్చటించమన్నావుగదూ! ఆఁ, వ్రాస్తాను. రాణీగారి ఆదేశాలను శిరసావహించందెవ్వరు? కానివచ్చిన చిక్కల్లా నిన్ను గూర్చి ఏమని వ్రాయాలా అని, నీవు చక్కని చుక్కపు సీతా! ఈ హుఁ ఇలా వ్రాస్తే నీవు తృప్తిచెందవు. నాకూ సంతృప్తిలేదు. పోనీ ఎదురుగా నన్నా వుండి వుంటే "చాదవీక చాంస్ హో, యా ఆఫ్ తాజ్ హో" అని అన్నా పాడివుండేవాడ్ని. పోబావా! నీవు ఎప్పుడూ ఇంతే అంటూ నీవు ప్రక్కకు తప్పుకు పారిపోవడానికి ప్రయత్నించేదానివి. కాని నేను గట్టిగా పాదవి పట్టుకొని నా హృదయానికి హత్తుకొని వుండేవాడ్ని. మరి నా పాటకు తగిన ప్రతిఫలం పొందకుండా వుంటానా? ఆ ప్రతిఫల చిహ్నమే నీ గులాబీ బుగ్గలపైనా అధరాల ముద్ర. ఇలా నేనువ్రాస్తూ వుంటే నీ బంగారు మేను పులకిస్తోందా! ఏమో బాబు నా కర్లు మాత్రం మూసుకపోతున్నాయి. నాకళ్ళముందు నీదివ్య మంగళరూపం ప్రత్యక్షమౌతూంది. దిక్కుతోచని నాకు క్రొత్త వెలుగును ప్రసాదిస్తోంది. ఆ వెలుగు మేలి మునుగులోనే నా బ్రతుకు వినూత్న దోబూచులు, ఆ వెలుగుమాటే బాటపైనే నాజీవితపు అవిరామ పయనం. నా ఆశలన్నీ ఆ నిశ్చలమైన వెలుగుపైనే. నా గ్రామలన్నీ ఆ నిర్మలమైన కాంతితోనే. కళ్లుమూసినా కళ్ళు తెరచినా ఎప్పుడూ నీవే సీతా! కొమ్మల గువ్వలు గుసగుసమన్నా రెమ్మల గాలులు విసురినా నీవే నా చెంత చేరుతున్నావేమోనని కన్నుల నీరిడి కలయచూస్తున్నాను సీతా! కాని అదంతా నాభ్రమ. నీవు ఎలావస్తావ్ ఎలా రాగలవు నీవు పరాయి చానివి, పరాయి సొత్తువి. నిన్ను పిలవటానికి నాకేమధికారమున్నది. నేను నీజీవితపు మధ్యదారిలో తటస్థపడ్డాను. మధ్యలోనే వీడిపోయాను కాని నీవు మాత్రము నీవుగానే నిల్చిపోయావు. ఎప్పుడూ ఇదే జరుగుతుంది. సృష్టి రహస్యమే ఇంత. మానవుడు పుడ్తాడు, గిట్టుతాడు, బ్రతికున్న నాల్గురోజులలోనే భాగవతమంతా ప్రపంచ మహానాటక రంగములో తాను ఒకచిన్న పాత్రధరించి తెరక్కాలాడుతాడు. కొంచెంసేపు కృష్ణుడైతే మరికొంతసేపు కుచేలుడూ, అర్జునుడూ, దుర్యోధనుడును, కాసేపు ఎర్రరంగు, కాసేపు తెల్లరంగు పూసుకొని వివిధ పాత్రల ప్రక్క వివిధ భంగిమలలో నటించి, అవసరమైతే తానే కొంచెంసేపు ప్రాంప్టర్ స్థానంలో నిలబడి మిగతా పాత్రధారులకు పోర్షన్ అందించి, ఆఖరులో ప్రార్థనా గీతాన్ని తుదిలో మంగళ గేయాన్ని తానే పాడి, తన కార్యక్రమం ముగిసిన వెంటనే నిష్క్రమిస్తాడురంగంనుండి. ఈ ఆద్యంతాలమధ్య కాలాన్ని "బ్రతుకు" అని పిలుస్తాడు. మనలని పిలువమంటాడు. సరే, మన మూ పిలుద్దాం. పోయిందేముంది? ఈ ఎశ్వనాటకంలో మనవీ రెండు పాత్రలు. నీవు సీతవి. నేను నీరాజుని, ఈ జన్మకు కాలేకపోయాం. కాలేము కూడా.

చిదిమితే పాలుగారేనీ చెక్కిలిబుగ్గలలో నా ప్రతిబింబాన్ని తినివి తీరాయుగాల తరబడి చూచుకుంటూ కూర్చోవాలని వుంది. నీచిట్టి పొట్టి గడ్డాని నామోటు పెదాలతో స్పృశించి చక్కలిగింతలు పెట్టాలని వుంది. ఇదంతా ఒకనాటి నీ సాన్నిధ్యంలోని నా స్వానుభవం. అదంతా మళ్లీ సంభవమంటావా సీతా! ఎమో, అసంభవమని మాత్రం నా అంతరాత్మ అనడంలేదు. ఒకమాట చెప్పమంటావా చిరకాలం నీ నన్నిహితుడ్నిగా నేను, శాశ్వతంగా జీవితాంతం జీవించాలని అనుకుంటున్నాను. వ్రాయటానికి చాలా వ్రాయవచ్చు. చిక్కటి తెలుగు భాషను ఏర్చి, కూర్చి, చక్కని శైలిలో మనోహరంగా హృదయ కుహరాలు ప్పొంగేలా కృష్ణశాస్త్రిగారి కవిత్వంలా, గంభీరమైన వాక్యాలు వ్రాయవచ్చు, ఎందుకదంతా? అమరగానంకంటే, అమృతపానంకంటే విశిష్టమైన ప్రత్యేకమైన, నిర్మలమైన, హృదయాన్నే ఏనాడో నీకు సమర్పించిన నాకు భాషతో, వెర్రి భావాలతో నిరర్థకమైన కవిత్వంతో ఏమిటి పని? వేయి వీణాతాదాలు కోటి స్వర్గాలు, పన్నీటి జల్లులు కలగలిపి గ్లాసులోపోసి అందివ్వగల నీ మనోహర సుందర స్వరూపం కావాలి నాకు, నీవేకావాలి. అంతే జీవితేశ్వరీ, మరి సెలవా.....ఎప్పటికీ నీ రాజు.

ఉత్తరం మడచి కవరులోపెట్టింది సీత. ఆమె కళ్ళనుండి రెండు కవోష్ణ భాష్పాలు రాలాయి అప్రయత్నంగా. ఈ ఉత్తరంవ్రాసి ఇప్పటికి నాలుగేళ్లు దాటింది బావ అనుకుంటాడామె. అప్పుడామె తన బావకు వరాయిది. ఇప్పుడు ఆమె అతని అర్ధాంగి తనే బావకు అర్ధాంగి కాకుండా వుంటే మరోలా నడిచేది కథ. బావ శాశ్వతంగా యీ లోకంనుండి నిష్క్రమించేవాడు. బ్రతికుంటే పిచ్చివాడై యుండేవాడు. ఈ అందం చందం మట్టిబారైయ్యేవి కాబోలు. బావే దగ్గరలేకపోతే తనేమైపోయుండేది. తన జీవితం వృథాఅయ్యేది. తనబ్రతుకు బండలయ్యేది, తనజీవిత వీణాతంత్రులు పుటికిక్కిన తెగిపోయుండేవి. ఆమె హృదయం పొంగిపొరలింది.

కిటికీలోనుండి లోనికి ప్రవేశిస్తున్న సాయంత్రపు సూర్యకిరణాలు ఆమె మోముతో దోబూచులాడుతున్నాయి. సంధ్యారుణకిరణాల వెలుగులో తళుకుమన్నది ఆమె సిల్కుచీర జరీఅంచు. నుదుటిపైన, నాసికపైన తెల్లగా మెరుస్తున్న స్వేద బిందువులను మెల్లన వత్తింది చీర చెంగుతో. గతంలోని విషయాలన్నీ చుట్టుముట్టాయి ఒక్కసారి.

ఐదేళ్ళనాటి సంగతి. అప్పటికామె పెళ్ళఅయి ఆరుసెలలైంది. ఇంతలో నాన్నగారికి విజయవాడనుండి హైదరాబాదుకు బదిలీఐంది. యస్. యస్. ఎల్. సి. చదువుకున్న తాను, తల్లి దండ్రులతో హైదరాబాదువచ్చి స్కూలులో చేరింది. అప్పుడే రాజుతో తనకు పరిచయమైంది. రాజు సచివాలయంలో వుద్యోగం చేస్తూ వుండేవాడు. అమ్మకు పెదతల్లి మనుమడట. వరుసకు బావ, పిదప తన బావ తన స్వంత బావ అయ్యాడు. బావతో తన పరిచయానికి కారకుడు మధు. మధు తనకు పెదతల్లి కొడుకు. రాజు మధు మిత్రులు. రాజుకు వారి కుటుంబంతో అంత సాన్నిహిత్యం లేకపోయినా రాజును గూర్చి మధు అప్పుడప్పుడు చెప్తూవుండేవాడు. రాజు విచిత్రమైన మనిషట. అతని బ్రతుకు బాటలోని ప్రతి అంగుళం కథట. అతడసలు స్వయంగా చేయి తిరిగిన కథకుడట. అతనో భగ్న హృదయుడట. ఎప్పుడూ ఊహా లోకాలలో విహరించే విహంగమట. రాజును గూర్చి ఎదేదో చెప్తూవుండేవాడు మధు. ఎంత శ్రద్ధగా వింటూండేది తను. అతని రచనలన్నీ చదివిం. అన్నీ విషాదాంతాలే. బాధేకథ అనుకు సుఖమంటే, ఆనందం అంటే తెలీనే తెలీదేమో అతనికి అనుకునేది తను. రాజు భగ్న హృదయుడే కాదు. భగ్న ప్రేమికుడు కూడా నేమో అన్నయ్యా! లేకపోతే ఏమిటి? ఆ పిచ్చి వ్రాతలు అన్నది తను మధుతో వొక సారి, నిజమేనన్నాడు మధు "నాకతన్ని చూడాలని వుంది. అలాంటి వ్యక్తులతో మాట్లాడితే ఎలా వుంటుందో, నీవు ఏమీ అనుకోకపోతే అతన్నొకసారి తీసుకొని రావ్?" తడబడుతూ అడిగింది తను మధుని.

(సశేషము)

ఆర్కిటిక్ పరిశోధనలో శిక్షుయువకుడుఎదుర్కొన్న కఠిన పరీక్షలు

రచయిత: హెచ్. సైక్స్

లండన్, అక్టోబర్ 3

ఒక యువకశిక్షు యింజనీరింగ్ విద్యార్థి ఆరు వారాలపాటు బ్రిటిష్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ సొసైటీ వారి పరిశోధక సంఘ సభ్యుడుగా ఆర్కిటిక్ సర్కిల్‌లోఉండి లండన్ నగరానికి తిరిగి వచ్చాడు.

అతడు మొదటిసారి మంచు చూశాడు, అతి కఠినమైన సహనశక్తి పరీక్షలకు లోనయ్యాడు. విపరీతమైన చలికి, మంచుగాలులకు గురియయ్యాడు. 19 యేండ్ల యీయువకుడు "తానొక ఉత్తమమైనపని ఇంత వరకెన్నడు చెయ్యనిది చేశాన"ని అన్నాడు. చరణ్ జీతింగ్ పార్మర్ యీ సొసైటీవారితోపాటు ఇలాంటి పరిశోధక యాత్రలో పాల్గొన్న ప్రథమ భారతీయుడు. అపాయాలతో కూడిన యీ యాత్ర చేసేప్పుడు యితని కార్యకలాపాలు యితడు అత్యంత ప్రీతికరమని సంపాదించాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఒక ముందడుగు వేయించాయి. డ్యూక్ ఆఫ్ ఎడింబరో యేర్పరచిన బహుమతుల పద్ధతిలోని ఒక బహుమతియైన "సిల్వర్ స్టాండర్డు"ని యితడు పొందాలని చిరకాలంగా ఛించాడు.

యీ సంఘంలో 69 మంది బ్రిటిష్ బడిపిల్లలు 17-20 సంవత్సరాల మధ్య నున్నవారు ఉన్నారు. "అతిథి పరిశోధకులు"గా వాళ్ళు చరణ్ జీతింగ్, దక్షిణ రొడీషియానుంచి యొక యువకుని, ఇద్దరు స్విస్ వ్యక్తులను, ఒక నార్వేజియా కుర్రవాణ్ణితీసుకున్నారు. వీళ్ళల్లో 12 మంది పెద్దవాళ్ళుఉన్నారు, వాళ్ళల్లో బ్రిటిష్ నాచురల్ హిస్టరీ మ్యూజియం ప్రతినిధి యొకరు. పర్ మినిస్ట్రీలోని వాతావరణ శాఖ అధికారి యొకరుకూడా ఉన్నారు.

ఆగస్టు 1వ తేదీవరకు వీళ్ళు నార్వేలోని నైసుఖిటిమా చేరేంతవరకు ప్రాతపద్ధతుల్లోనే పడవలమీద. రైళ్ళమీద, బస్సుల్లోను ప్రయాణం చేశారు. అక్కడ స్థిరపడేసరికి రెండు రోజులు పట్టింది. ఈ రెండురోజుల్లో వీళ్ళు భూగర్భశాస్త్రజ్ఞులుగా, మంచు భూగర్భాలో యెలాంటి మార్పులు చేస్తుందో చదివే శాస్త్రజ్ఞులుగా, పర్యవేక్షకులుగా, ప్రకృతి చరిత్రకారులుగా, వాతావరణ శాస్త్రజ్ఞులుగా, సైనిక దళంగా-ఆరు జట్లుగా విభజింపబడ్డారు. బేస్ కాంప్‌నుంచి, వీరు పరిశోధించాలనుకున్న కేంద్రాలను దగ్గర దారులను కనిపెట్టే పని ఇతనికిచ్చారు. ఈ నూతన మార్గాలు యాత్రలకు గాని, వార్తలు పంపేందుకుగాని ప్రయోజన కారులుగా ఉండాలి.

భూభాగాన్ని చూచేతవరకు పిల్ల పని సులభంగానే కనిపించిందట. కాని ఎత్తైనకొండ చరియలు ఎక్కడం, మంచు కొండల్ని అధిగమించడం, నడుముల్లోతున ప్రవహించే పర్వత ప్రాంతపు నదుల్లో, పాదాలు పట్టు విడే పరిస్థితుల్లో మహా వేగంతో ప్రవహించేప్పుడు వాటిని దాటడం ఇవన్నీ కష్టతరమయ్యాయని, చరణ్ జీతింగ్ చెప్పాడు. విరామకాలంలో ఈ పరిశోధక సంఘానికి సినీఛాయా చిత్రకారుడుగా కూడా యీయన పని చేశారు. వీరి గమ్యస్థానమైన నార్వే లోయా, స్వీడన్‌ల సరిహద్దు ప్రాంతం వెళ్ళేప్పుడు 4000 - 5000 ల అడుగుల యెత్తున పయనింపవలసి వచ్చినప్పుడు ఎంతమ మొదటి నూరుగా సమీపంలో అద్భుతమైన, మెత్తని, పరిశుభ్రమైన మంచును చూశాడని చెప్పాడితను. 69 మైళ్ళ దూరాన్ని వీళ్ళు రెండున్నర రోజుల్లో నడిచారు. సాధారణంగా పనిలో ఆర్కిటిక్ సర్కిల్ శోభాయమానంగా ఉంటుంది. నీలాకాశం, సూర్యకాంతి యివన్నీ చక్కగా ఉంటాయి. కాని ఆగస్టు 13 వరకు వీళ్ళు ఆనంద దాయకంగా గడిపిన వేళవి, 45వ మైలు చివరికి చేరేసరికి వాతావరణం మారి వారికంత సుఖవంతంగా కనిపించలేదు. అతివేగంగా వీచిన ఒకగాలి చలిగాలిగా మారి వీరి అరుగుడారాలను కొట్టుకొని పోయింది. గుడారాల్లోక పర్వతపు క్రింది భాగానికి రావలసివచ్చింది వీళ్ళంతా ఈచలిగాలితో పోవాడుతూ వీళ్ళు వెనక్కితిరిగి వచ్చారు. ఇంతకు ముందు శిక్షితులవడంవల్ల వీళ్ళపని సుఖంగానే సాగింది కానివీళ్ళు పర్వతపు భూభాగంనుంచి 30 మైళ్ళ దూరంలో ఉన్నప్పుడు రాత్రికి గుడారాలువేసుకుని రాత్రిభోజనం తయారుకుగా ఉపయోగింపబడే వాయువును నిప్పుటుకొని యిద్దరు కుర్రవాళ్ళకు గొప్పగా గాయాలు తగలడం. వీరి గూడారాలు పూర్తిగా కాలిపోవడం జరిగింది. నేహార్థభావంతో, పదిమంది కలిసిమెలిసి పనిచెయ్యడంవల్ల ఆ పరిశోధకయాత్ర అత్యంత విజయవంతంగా రూపొందిందనీ, అది ఒక విచిత్రాను భూతియనీ, చరణ్ జీత్ అన్నాడు.

భారత సైన్యంలో చరణ్ జీత్ తండ్రి ఒక మేజర్. 1957 లో తన తండ్రి ఇండియా హౌస్‌లో సైనిక వ్యక్తిగా నియోగితుడైనప్పుడు చరణ్ జీత్ బ్రిటను దేశానికి వచ్చాడు. తన తండ్రి భారతదేశానికి తిరిగిపోగా యితను మాత్రం ఇంజనీరింగ్ చదువుతూ యిక్కడే ఉండిపోయాడు.

(నెఫెన్)

అమెరికన్ విద్యావిధాన విశిష్టత

మద్రాసు ప్రొఫెసర్ల అనుభవాలు

మద్రాసు అక్టోబరు 3

అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసంచేసే విద్యార్థులు పైతం ఒక కట్టుబాటుతో కష్టపడి పని చేయవలసి ఉంటుంది, ఇది ఆ విద్యా విధానంలో గొప్పవిశేషంఅని మద్రాసు ప్రొఫెసర్లు తమ అభిప్రాయం చెలిబుచ్చారు.

వీరిద్దరు గిండి యింజనీరింగు కళాశాల అధ్యాపకులు. వీరు అమెరికాలో ఎం. ఎస్. డిగ్రీకోర్సు సంవత్సరన్నర పాటు చదివి ఈ మధ్య నే తిరిగి వచ్చారు. అమెరికా టి. సి. ఎం. వీరి ప్రయాణానికి చదువులకు పెట్టు భరించింది.

వీరిలో ఒకరు పి. దురైబాబు, గిండీ ఇంజనీరింగ్ కాలేజ్ వియాలజీ శాఖ అధిపతి, రెండవవారు పి. పురుషోత్తమన్. ఈయన సివిల్ ఇంజనీరింగ్ లెక్చరర్.

శ్రీ దురైబాబు రోలాలో మిసోరీ మైనింగు స్కూల్లో చదివారు. ఈయన అమెరికా కెనడాలలో అనేక జియాలజీ సంస్థలు, గనులు చూచాడు.

"పైకిరావాలంటే కష్టపడి పని చేయాలి. అప్పుడు ఉన్న సమయం చాలదనిపిస్తుంది." అన్నాడు శ్రీ దురైబాబు.

అమెరికాలో ఇండియా విద్యార్థులు తెలివిగలవారన్న పేరు తెచ్చుకొన్నారు. కనుక కొత్తగా వెళ్ళినవారు ఆ పేరు నిలపటానికి కష్టపడి పని చేయాలి.

శ్రీ పురుషోత్తమన్ కార్నెగీ యూనివర్సిటీలో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ చదివారు. ఈ యూనివర్సిటీ న్యూయార్కు రాష్ట్రంలో ఇతాకాలో ఉన్నది అమెరికాలో ఉన్నత విద్య రోజూ కష్టపడి పనిచేయటంమీద ఆధారపడి వుంటుంది. ప్రతి 50 నిమిషాల తరగతికి విద్యార్థి 4 గంటలు ఇంటివద్ద పని చేయవలసి ఉంటుంది అని శ్రీ పురుషోత్తమన్ అన్నారు.

ఇందువల్ల విద్యార్థి విస్తారంగా చదివి ఉంటాడు. అట్లా నిరంతర కృషి చేయడానికి యూనివర్సిటీ మంచి సౌకర్యాలు కల్గిస్తుంది, మంచి లైబ్రరి వసతులు ఉంటవి.

తానుకూడా ఆ విధంగా తన విద్యార్థులకు పాఠాలు చెప్పి ప్రయోగం చేసి చూడాలనుకుంటున్నానన్నాడు శ్రీ పురుషోత్తమన్. ఇక్కడి విద్యా పద్ధతిలోనే ఈ పని చేయవలసి ఉంటుంది.

అమెరికన్ ఉన్నతవిద్యాభ్యాసంలో కనపడే విశేషాంశాలలో కాలేజి విద్యార్థి సబ్జెక్టు ఎన్నిక చేసుకోటానికి విస్తృత అవకాశం ఉంటుంది. పాఠ్యక్రమాభివృద్ధిపట్ల సదా శ్రద్ధ చూపబడుతుందని ఆయన పేర్కొన్నారు-పాఠ్య క్రమాన్ని కంట్రోలు చేసేది ప్రొఫెసర్లే గనుక విద్యాబోధనకు అధునాతనంగా ఉంచుతారని, నూతన పరిణామాలను వారు ఎప్పటికప్పుడు అందచేస్తుంటారని ఆయన చెప్పారు-ఇంకా స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌వంటి వాటిల్లో యూనివర్సిటీలకు ప్రభుత్వ శాఖలకు ప్రయివేటు సంస్థలకు మధ్య మంచి సహకారం ఉంటుంది - తత్ఫలితంగా సమాజానికి పరిశోధనవల్ల శీఘ్ర సత్ఫలితాలు లభిస్తుంటవి-

శ్రీపురుషోత్తమన్ కార్నెగీ యూనివర్సిటీలో "లిమిట్ డిజైన్ అండ్ రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ – అనే విషయంమీది ప్రత్యేక కృషి చేశాడు-నిర్మాణ ఇంజనీరింగులో ఇది పరిణామదశలోఉన్న కొత్తఅంశం- ఆమెరికాలో కొత్త డిజైన్లు. భద్రతాంశాలు కలిసి అత్యంత ఉపయోగకరమైన, భద్రతఉండే, కొత్త నిర్మాణాలకు అవకాశం ఇచ్చినవన్నారాయన-

అమెరికన్ ప్రజలతో కలసి మెలసి ఉండటం వీరిద్దరికి ఆనందం కల్గించింది-అమెరికన్ ప్రజలు స్నేహోదరభావాలు చూపారని అనగా, అంత మంచి అతిథి ప్రియుల్ని తానెక్కడా చూడలేదన్నాడు పురుషోత్తమన్-అమెరికా ప్రభుత్వంలో ఒక శాఖ అయిన అంతర్జాతీయ సహకార నిర్వహణశాఖ తమ చదువులపట్ల చూపిన శ్రద్ధలు వారు ప్రశంసించారు-

గోలకొండ గ్రంథాలయము

'పిల్లలకు తారక విద్య'

"పిల్లలకు తారక విద్య" రచయిత శ్రీ నవయుగ వేమన. వెల 15 నయా పైసలు, ప్రతులు కావలసినచోటు నవయుగ వేమన బుక్‌డిపో, మచ్లీపాలెం, విశాఖ పట్టణం-4

పిల్లలకు తారక విద్యద్వారా జ్ఞాపక; (ధారణ) ఆత్మ శక్తులను పెంపొందింపచేసే గుప్త రహస్యమును రచయిత యీ చిన్న పుస్తకములో పాఠకులకు విశదపరిచారు. తారక విద్యఅంటే ప్రాణాయామమని, దానిని సాధనద్వారా అలవర్చుకోవచ్చునని ఆయన తన బిడ్డలకు నేర్పి లోకానికి ఋజువు చేశారు. ప్రాణాయామం మహత్తరమైన యోగ విద్యలను సాధించుటకు పూనాది వంటిదని పూర్వం అందరూ అంగీకరించినదే. దీనిలో యింత శక్తివున్నదని యీ తరానికి చెందినవారికి కొత్తగా తోస్తుందనటంలో ఆశ్చర్యపడవలసిన పనిలేదు. రచయిత యిలాంటి అమూల్య విషయాన్ని వ్యాప్తిలోకి తీసుకొని రావడానికి తీసుకొంటున్న శ్రద్ధాసక్తులు ప్రశంసనీయములు. ఈ సందర్భంలో ఆయన యీ విధంగా సాగే ప్రచురణవరకే తమ కార్యక్రమానికి పరిమితులు యేర్పరచకుండా వాడ వాడలా యీ విద్యలను తమ చిన్నారి బిడ్డలచే ప్రదర్శన లిప్పించటం మంచిదని మా సలహా. ఈ పద్ధతివల్ల భవిష్యత్తు తరాలవారికి మంచి లాభం చేకూర కలదని మా విశ్వాసం.

ఉపాధ్యాయ షష్టిపూర్తి సంచిక

శ్రీ వెంపటి పురుషోత్తం ఎం. ఏ. ఎల్. టి; యం. యల్. సి. గారికి యీ నెల 24 న విజయవాడలో జరిగిన షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో విడుదలచేయబడ్డ షష్టిపూర్తి సంచిక మా కార్యాలయానికి చేరింది. ఈ సమయంలోనే శ్రీ పురుషోత్తంగారికి "ఉపాధ్యాయ రత్న" అనే బిరుదు కూడ బహూకరింపబడింది.

శ్రీ పురుషోత్తంగారు ఉపాధ్యాయులుగాను, ప్రధానోపాధ్యాయులుగాను తెలుగు నాడుకు చిరపరిచితులు. ఆయనను గురించి యీ సంపుటిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆంధ్రి ఆంగ్ల భాషలలో వ్రాసిన వ్యాసాలు వల్లనైతే నేమి శాసన మండలిలో వివిధ విషయాంశాలపై ఆయన చేసిన ప్రసంగాలవైతే నేమి విద్యా రంగానికి కొక ఆణిముత్యమువంటి వారని ఉపాధ్యాయ లోకానికి కులపతివంటి వారని విద్యార్థులకు ఆదర్శ దేశికులని చెప్పక తప్పదు. ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించే వారికి ప్రతక్షలేక బడి పంతులు ఉద్యోగం అన్న పామెక సత్య దూరమైనదని శ్రీ పురుషోత్తంగారు యీ వృత్తిలో నిర్వహించిన పాత్రి రుజువుచేస్తున్నది. ఆయన ప్రతిభా విశేషాలను వెలుగులోకి యీ కృతంగా తెచ్చిన ఉత్సవ సంఘ సభ్యులభినందనీయులు, ఆయన ఉపాధ్యాయులకు రత్నమువంటి వారేనని ఆయనతో పరిచయమున్న ప్రతి వ్యక్తి అంగీకరించటం ఖాయం. ఉపాధ్యాయ రత్నకు మా శుభా కాంక్షలు.

అల్ప సంఖ్యాక భాషా వర్గాలకు రక్షణలు

నవంబరు నెలారంభంలో అమలు సంఘం తొలి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

అల్ప సంఖ్యాక భాషా వర్గాలకు గల వివిధ రక్షణలు ఎలా అమలు జరుగుతున్నదీ పరిశీలించేందుకూ, జాతీయ సమైక్యతను పెంపొందించేందుకూ ఏర్పడిన అమలు సంఘం తొలి సమావేశం వచ్చే నవంబరు నెలారంభంలో జరుగనున్నది.

అయిదు మాండలిక సమితుల ఉపాధ్యక్షులు యీ సంఘంలో సభ్యులు. దేశీయాంగమంత్రి అధ్యక్షులు. ఆయన యీ సమావేశానికి యితర ముఖ్య మంత్రులనూ, లేదా యితర మంత్రులను కూడా ఆహ్వానించవచ్చును. ఈ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఢిల్లీలో ఆగస్టు నెలారంభంలో జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల సభ నిర్ణయించింది.

జాతీయ సమైక్యత పెంపుదలకు గల ప్రాముఖ్యం దృష్ట్యా ఇంతవరకూ తీసుకున్న చర్యలను సమీక్షించడానికీ, అవసరమైతే, మరికొన్ని చర్యలు సూచించడానికీగాను ముఖ్యమంత్రుల, కేంద్ర మంత్రుల సమావేశాలు తరచు జరుగుతూ వుంటాయి.

అల్ప సంఖ్యాక భాషా వర్గాలకు గల రక్షణలు అమలునుగురించి తమ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధవహించవలసి దని మాండలిక సమితులను కోరడమైంది.

ఆల్బరూనీ వ్రాసిన 'ఇండియా,

క్రొత్తఢిల్లీ, అక్టో 3

సాహిత్య అకాడమీవారి ప్రోత్సాహంతో కేరళలోని ఒక అరబ్ పండితుడు 11వ శతాబ్దపు యాత్రికుడు, చరిత్రకారుడు అయిన ఆల్బరూనీ వ్రాసిన "ఇండియా"ను మలయాళం భాషలోనికనువదించారు-సాహిత్య అకాడమీ దీన్ని ప్రచురించేందుకు ఒప్పుకున్నది-

భారతీయుడుకాని ఒక వ్యక్తి భారతదేశంపైన వ్రాసిన గ్రంథాల్లో అతి ప్రాచీనమైనవాటిలో ఒకటైన ఇతని పుస్తకం అధికారికమైన, ప్రామాణికమైన

శ్రీనాథ భారతము

శ్రీనాథుని సమకాలిక కవులు (1)

శ్రీనాథ భారతము 11వ వ్యాసము నేటినుండి ప్రచురిస్తున్నాము. "ఎడిటర్"

శ్రీనాథుని ప్రభావమాతని సమకాలీనులలోను, తరువాతివారైన పెద్దనాదులమీదను బాగుగా కనిపించును. ఇతడు ప్రబంధరీతికి వేసిన బీజమభివృద్ధిచెంది, కృష్ణదేవరాయల కాలములో ఫలవంతమైనది. పోతన, జక్కన, అనంతామాత్యుడు, గౌరన, మడికి సింగన, దగ్గుపల్లి దుగ్గన, కొఱవి గోపరాజు, చూబగుంట నారాయణ, పిల్లలమర్రి పిన వీరభద్రుడు, నంది మల్లయ, ఘంట సింగయ, భైరవకవి, నిశ్శంక కొమ్మన, కొలని గణపతి దేవుడు, తాళ్ళపాక అన్నమాచార్యుడు మొదలైనవారలీయుగమున విలసిల్లిన కవి గ్రామణులు.

వీరిలో కొందరు శ్రీనాథుని కవితారీతుల ననుసరించినవారు. మరి కొందరు తాము ప్రత్యేక మార్గములను వేసినవారుగానుండిరి. దగ్గుపల్లి దుగ్గన, శ్రీనాథునకనుంగు మరదియు, శిష్యుడునైయుండి తన కావ్యమున నాతని విశేషముగా స్తుతించెను. శ్రీనాథుని సమకాలికులలో కొందరైన జక్కన, అనంతామాత్యుడు, నిశ్శంక కొమ్మన, గౌరన, దగ్గుపల్లి దుగ్గన, కొఱవి గోపరాజుల గురించి తెలిసికొందము.

1. జక్కన

జక్కన మహాకవి విక్రమార్క చరిత్రమను పద్యకావ్యమును రచించెను. ఇతడు నియోగి బ్రాహ్మణుడు. పెద్దయమాత్యుని పుత్రుడు. ఇతడు తన గృహ నామముగాని, గోత్రమునుగాని, నివాస స్థలమునుగూర్చి గాని తన గ్రంథమునందెచ్చటను పేర్కొనలేదు. తన కావ్యము నీతడు విజయనగర ప్రభువగు దేవరాయల గణకుడైన సిద్ధనమంత్రి కంకితమిచ్చెను. దేవరాయలు క్రీ. శ. 1406 నుండి 1422 వరకు పరిపాలించియుండెను. కావున జక్కనయు, సిద్ధనామాత్యుడును ఈకాలమున నుండియుందురని శ్రీ లక్ష్మీరంజనంగారు తమ సాహిత్య చరిత్రలో వ్రాసియుండిరి.

కృతిభర్తయైన సిద్ధనామాత్యుని పూర్వీకులుగూడ కవులుగాను, గణకులుగాను ప్రసిద్ధినందిరి. వీరివంశమున మూలపురుషుడగు సూరన సోమయాజి నిఖిలాగమవేత్తయనియు, ఎద్దనపూడి రాజేంద్రచోడక్షుమారమణుచేత నగరారములను పొందెననియు తెలియుచున్నది. కృతిపతియైన సిద్ధనమంత్రి తండ్రి జన్నమంత్రి. వీరిరువురును దేవరాయల యాస్థానమునందుండిరి. కవి సిద్ధనమంత్రి నిట్లు వర్ణించెను:

సీ॥ చిత్రగుప్తునకైన చింతింప నరుదైన
గణిత విద్యాప్రౌఢి ఘనతకెక్కి
నవరసంబులయందు నవ్య కావ్యంబులు
కవి జనంబులు మెచ్చగా నొనర్చె
వాణిమాత్యముల సోయగము మించిన వ్రాలు
వరుసతో నిరుగేల వ్రాయనేర్చె
వాత్మీయ లిపియట్టు లన్యదేశంబుల
లిపులను చదువంగ నిపుణుడయ్యె
గీ॥ దేవరాయ మహీరాయ ధీవిధేయ
మంత్రివల్లభ చామనామాత్యదత్త
చామర చ్ఛత్ర భూషాది సకల భాగ్య
చిహ్నముల నొప్పె జన్నయ సిద్ధమంత్రి.

దేవరాయల మంత్రియైన చామనామాత్యునిచేత సిద్ధనమంత్రి ఛత్రచామరాదులను బొందినట్లు మనకు తెలియుచున్నది.

కవి తన కావ్యమునందెచ్చటను కృతిపతి ఇంటి పేరును చెప్పలేదు. కొందఱు పూర్వ కవులు తమ గృహ నామములనుగాని, కృతిపతుల గృహ నామములనుగాని చెప్పక, కేవలము పేర్లను మాత్రమే చెప్పుచుండెడివారు. ఇతడట్లు తెలియజేయకపోయినను వీరింటి పేరు వెన్నెలకంటివారని ప్రతీతి కలదు. కృతిపతియైన సిద్ధనమంత్రికిని, ఇతని పూర్వీకుల నామముల చివర "మంత్రి" అను శబ్దముండుటచే వీరు నియోగి బ్రాహ్మణులని చెప్పవచ్చును. విక్రమార్క చరిత్రలోని పద్యంతములలోనున్న యీ క్రింది పద్యమువలన సిద్ధనమంత్రి ఇంటి పేరు వెన్నెలకంటివారని సంశయించుట కవకాశము కలదు.

వెన్నెలకంటి సూర్యుడు వివేక గుణాఢ్యుడు వేదశాస్త్ర సం
పన్నుడు రెడ్డి వేమనరపాలకుచేత మహాగ్రహారముల్
గొన్న కవీంద్ర కుంజరు డకుంఠిత తేజుడు పెద్దతండ్రిగా
సన్నుతిగన్న సిద్ధనకు సంతత దాసకళా వినోదికిన్.

ఈపద్యములో చెప్పబడిన సూర్యుడు సిద్ధనకు పెదతండ్రియైన భాస్కరుడని చరిత్రకారులభిప్రాయపడుచున్నారు.

ఇతడు తన కావ్యములో భారతము తెనిగించిన కవిత్రయమువారిని మాత్రమే స్తుతించెను. ఇతడు కుకవినింద అను పేరుతో నుకవులను స్తుతించినాడు.

కవియు పండితుడునైన సిద్ధనమంత్రి జక్కన కవీశ్వరుని ప్రతిభా విశేషముల నీరీతిగా శ్లాఘించినాడు.

చక్కన నీ వైదుష్యము
చక్కన నీ కావ్యరచన చాతుర్యంబున్
చక్కన నీ వాగ్వైఖరి
చక్కన నీ యాశుమహిమ జక్కన నుకవీ!

స్వాభావిక నవకవితా
ప్రాభవముల నుభయభాష ప్రౌఢిమ జెప్పన్
భూభువనంబున సరిలే
రా భారతి నీవుదక్క నన్నయ జక్కా!

పై పద్యమువలన నీతడాశు విద్యలో నేర్పరియని తెలియుచున్నది.

శ్రీనాథయుగము పురాణ ప్రబంధ యుగములకు సడిమికాలము. ఈ కాలమునందలి కవులు పురాణములను పేరుతో ప్రబంధములను వ్రాయుచుండిరి. ఈ పురాణములందు ప్రబంధములలోనుండు అష్టాదశ వర్ణనలను ప్రవేశించినవి. నన్నయ తిక్కనాదులు ధర్మదృష్టితో కావ్యరచన గావించిరి. తరువాతి కవులు కళాదృష్టితో కావ్యములు వ్రాసిరి. వాటి నుండియు శృంగారరస మగ్రస్థానమును వహించినది. అద్భుత వృత్తాంతములను వీరగాథలను చదువుట యందీకాలమువారి కభిలాష మిక్కుటముగా నుండెను. మాయ, ఇంద్రజాలములతో కూడిన వృత్తాంతములకే ప్రాధాన్యమీయబడుచుండెను. జక్కన మహాకవిగూడ ఇట్టి పాఠకులను దృష్టి యందుంచుకొనియే విక్రమార్క చరిత్రను రచించెను.

విక్రమార్కుడు చారిత్రక పురుషుడు. ఈతనిపేర "విక్రమార్క శకము" వాడుకలో నున్నది. విక్రమార్కచరిత్ర మెనిమిది యాశ్వాసములు గల గ్రంథము. విక్రమార్క నృపాలుని నిరుపమాన దివ్యగాథ లిందుకలవు. భారత రామాయణాదులయందలి గాథలెట్లు దేశమునందు వ్యాప్తమైనవో అదేవిధముగా విక్రమార్క నృపాలుని గాథలుగూడ సర్వజన విదితములు. రామాయణాది గ్రంథములందలి మహాపురుషులవలెకాక నీతడు చరిత్రమునందు ఖ్యాతికెక్కిన మహాపురుషుడు. ఇతని రాజ్యము భారతదేశమున పశ్చిమోత్తర భాగమునందుండినను ఈతని గాథలు ఆసేతు హిమాచల పర్యంతము వ్యాపించినవి. జక్కనమహాకవి ఈ కావ్యమునందు శృంగార వీర రసములను మధుర మనోజ్ఞముగా పోషించెను. యుద్ధవర్ణనల నద్భుతముగా గావించెను.

ఇతడు విద్వత్కవి. కవిత్వ మతిప్రౌఢముగా నుండును. కవిత్వమున మూడువంతులు సంస్కృత శబ్దములును ఒకవంతు తెలుగు పదములునుండును. ఒక్కొక్కచోట ముద్దులూలుకు తెలుగు పదములను వెదజల్లియున్నాడు. పద్యములందెచ్చటను వ్యర్థపదములు గోచరింపవు. పదలాలిత్యము, అర్థగాంభీర్యముగలిగి పద్యములు మనోజ్ఞములుగా నుండును. సభ్యశృంగారమును వర్ణించుటలో నీతడు తిక్కనతో సరితూగ గలడు. ఇతడు చేసిన స్వభావవర్ణనలను చూచిన నితని వస్తువిజ్ఞానము, భావనాపటిమ కనులకు గట్టును. స్వాభావికములైన వర్ణనలకంటెను ఉత్ప్రేక్ష, అతిశయోక్తుల యందీతని కభిమానము మెండు. అల్పాక్షరములలో అనల్పార్థము నిమిడించుట ఇతనికి వెన్నతో బెట్టిన విద్య. కవిత్వము సలక్షణమైనది. సరసజన హృదయంగమముగా నుండును.

ఇతనికి సంస్కృతాంధ్రములందసమాన పాండిత్యము కలదు. సంస్కృత పదభూయిష్ఠ రచన మిట్లుండును.

"రథి విక్రమప్రౌఢ రథిక లీలారూఢ నానావిధ స్యందనములతోడ" అలతి అలతి తెలుగుపదములను గూర్చుటయందీతనికిగల నేర్పున కీక్రింది పద్యముదాహరణము. దీనియందు మారుడోయనునట్లున్న విక్రమమారుని వర్ణించెను.

వెన్నెల జరియిడ్డ వెండి తీగెలబోలు
యజ్ఞోపవీతంబు లఱుత నమర
.....
మారుడనగొప్పు విక్రమమారు గాంచె.

పోతనామాత్యునివలె నీతడుకూడ పెక్కు పుణ్యస్థలములను దేవతలను అంత్యానుప్రాసములతో వర్ణించెను. విరూపాక్షుని ఈ విధముగా వర్ణించెను.

ఇక్షుధను ర్విపక్షుని రవీందు కృతాక్షుని సర్వదేవతా
ధ్యక్షుని నాదిభిక్షుని హతప్రతిపక్షు గృతాంత దంతి హ
ర్యక్షు మహామహుక్షు శరణాగత రక్షుణదక్షు శ్రీ విరూ
పాక్షుని జ్ఞానతేంద్ర కమలాక్షుని గాంచె కృపాకటాక్షునిన్.

ఇతని కవితా చమత్కృతి ఈ క్రింది స్వభావోక్తి వర్ణనమునందు తెలియును.

వలభుజముం గపోలమును వంచిమలంచినమోము లజ్జయున్
లలిత కటాక్షముం బ్రియవిలాసము జిత్తము చిత్తజాతుడుం
దలపులు గోర్కులుం దెరయ దద్దయు నొప్పె విహార శయ్యపై
విలసిత లీలబాల బుటవ్రేల నిలాతలమున్ లిఖించుచున్.

చక్కని సామెతలను తన పద్యములలో నిముడ్చును.

సిరియును నాయువుగడు న
స్థిరములు జను డదయుడిది మదిం దెలిసియు జే
యరు ధర్మము "ధర్మస్య
త్వరితాగతి"యను పురాణ వచనము వినరే.

శ్రీ జె. మురళీధర్

ఎందు "గుడి మింగువారికి నంది పిండివడియ"మను పల్కెఱుంగరే పుడమి లోతుగా పరిశీలించి బురువర్ణనములను గావించెను. ఆంధ్రదేశములోని పుణ్యక్షేత్రములైన శ్రీశైలము, అహోబిలము నీతడు మిక్కిలి భక్తిప్రపత్తులతో వర్ణించెను. అంత్యానుప్రాసముతో శ్రీశైలమునిట్లు వర్ణించెను.

శ్రీ లలితుండు దాన గుణ శీలి పురందరుడంతగాంచె శ్రీ
శైలము రుగ్జరామరణ సంక్షయకారి ఫలౌషధీ లతా
జాలము సార్వకాలిక వసంత నితాంత లతాంత విన్ఫుర
త్పాలము సాను సంగత లసన్మణిదీప్త దిగంతరాళమున్.

ఇదే శ్రీశైలమును వర్ణించు సందర్భమున శ్రీ విరూపాక్షదేవు నీతడు సంస్కృత శ్లోకములలో నంత్యానుప్రాసముతో స్తుతించెను.

నమతి సుమతి సంగం, నాట్యలీలాభ్ర తుంగం
కరధృత శయనాంగం, కాలకూటాభిషంగం
నిగమతరు విహంగం, నిత్యయుక్తానురంగం
పితభపిత సురంగం, శ్రీ విరూపాక్ష లింగం.

కథాకథనమునందును, అతిశయోక్తి వర్ణనములందును, పామెరలను జాతీయములను ప్రయోగించుటయందును, స్వాభావిక వర్ణనములనుగావించుట యందును, అంత్యానుప్రాసముతో పద్యరచన చేయుటయందును శయ్యా సౌష్ఠవమునందును, గంభీరపద గుంభనమునందును ఇతడు దిట్ట. కుకవి నింద చేయునప్పుడీతడు చెప్పిన నవశబ్దార్థ రసానుబంధ పద విన్యాస క్రియా భావ గౌరవపాక ధ్వని రీతి శయ్యా"లన్నియును నీతని కావ్యమున కలవు.

2. అనంతామాత్యుడు

ఇతడారుచేల నియోగి బ్రాహ్మణుడు. కౌండిన్యస గోత్రుడు. ఆపస్తంబ సూత్రుడు. తండ్రి తిక్కన. తల్లి మల్లమాంబిక. ఇతడు భోజరాజీయము, రసాభరణము, ఛందోదర్పణము అను గ్రంథములను వ్రాసెను.

ఇతడు రసాభరణమును శా. శ. 1356 అనగా క్రీ. శ. 1434 లో వ్రాసినాడు. కావున నీతడు శ్రీనాథుని కాలమువాడని శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు భారతిలో నొక వ్యాసము వ్రాసిరి. ఈతడు కావ్యములో తన పూర్వీకుడైన బయ్యనను స్తుతించి, యాతడు తిక్కనసోమయాజి కాలములో నుండినట్లీక్రింది పద్యములో తెలిపెను. ఆతడు కవిబ్రహ్మయైన తిక్కనచే భవ్యభారతి యని మెప్పువడసెననియు చెప్పెను.

క్షితి క్రతుకర్త నా వినుతి చేకొని పంచమ వేదమైన భా
రతము దెనుంగు బాస నభిరామముగా రచియించినట్టి యు
న్నత చరితుండు తిక్కకవినాయకుడాదటమెచ్చి భవ్య భా
రతియన బేరుగన్న కవిరత్నము బయ్యనమంత్రి యల్పుడే.

ఈతడు తన తండ్రియైన తిక్కన కృష్ణామండలములోని పెరుమగూరి నివాసి యనియు, శ్రీకాకుళమున కొడయుడైన యాంధ్రవల్లభుని సేవ చేయుచుండినట్లును భోజరాజీయమున తెలుపుకొనినాడు.

తిక్కనామాత్య మల్లమాంబికల కాఱుగురు పుత్రులు జనించిరని చెప్పుచు, నాయార్గురిలో నొక్కొక్కడు వేఱు ఱుండ్లకు మొదలగునని తలంచి పెద్దలు వీరాఱుగురని నుడివిరని యీ క్రింది పద్యములో చమత్కారముగా చెప్పినాడు.

భూనుత కీర్తి ముమ్మడి విభుండు మదగ్రజుడేను వైష్ణవ
ధ్యాన సమాహితాత్ముడ ననంత సమాఖ్యుడ నాదు తమ్ముల
జ్ఞానవిదూరు లక్కనయు సత్కవి చిట్టనయున్ వివేక వి
ద్యానిధి రామచంద్రుడు నుదారుడు లక్ష్మణ నామధేయుడున్.

ఈ యార్వురు నొక్కొక్కడు
వేయిండ్లకు మొదలుగాగ వెలయుచురని నా
దే యాఱుగురు పేరిడి
రీయన్వయమునకు నేవ్యమెఱిగిన పెద్దల్.

ప్రథమాశ్వాసమున తను విష్ణుభక్తుడననియు, వాణీ వరప్రసాదలబ్ధ కవితా యశుడననియు చెప్పుకొనియెను. ఇతడు మిక్కిలి వినయశీలుడు. మృదుస్వభావము కలవాడు. కావ్యములో కుకవి నిందచేయలేదు. తనను గూర్చి యతిశయోక్తులతోను యాడంబరముగాను కృత్యాదిని చెప్పుకొనలేదు. ఇతడొక కృతిని రచించవలెనను యత్నములో నుండగా నొకనాడు స్వప్నమం దహోబిల నృసింహస్వామి ప్రత్యక్షమయ్యెను. అనంతుని గురువాతని ప్రక్కనేయుండి భగవానుని కృతిభర్తగా చేయుమని యాతని ప్రోత్సహించెను. కలకరగిన తరువాత తాను రచించదలచిన భోజరాజీయము నహోబిలదేవున కంకితముగా సమర్పించుటకు నిశ్చయించుకొనెను.

(ఇంకా వుంది)

చిత్రసీమ

మహాత్మాగాంధీ: హాలీవుడ్ చిత్రం

అసాధారణమైన రహస్యంతో కూడిన మహాత్మాగాంధీ జీవితంపైన ఒక హాలీవుడ్ చిత్రనిర్మాణం చురుకుగా సాగుతున్నది.

ఇంతవరకూ యీ చిత్రం పేరు "ప్రాజెక్టు 942" అని ఉండింది కాని యిందలి విషయం పైకి పొక్కింది. నవంబరులో నిర్మాణ ప్రారంభము కాబోయే యీచిత్రానికి దర్శకుడుగా, నిర్మాతగా మార్క్ రాబ్సన్ ఉంటారని తెలిసింది. నిర్మాతలు ఎన్నో ఏండ్లుగా మహాత్ముని జీవితాన్ని చిత్రంలో చూపించాలని ప్రయత్నించడము జరిగింది. బ్రిటన్ దేశస్థుడు సర్ ఆలెక్ గిన్నెస్ గాంధీజీ జీవితాన్ని చిత్రంగా రూపొందించాలని చిరకాలంగా వాంఛించి యీయన జీవితాన్ని, గుణగణాల్ని జాగ్రత్తగా చిత్ర నిర్మాణం దృష్టిలో పెట్టుకొని చదవడం మొదలెట్టాడు.

రాబ్సన్ నిర్మించబోయే చిత్రంలోని నటీనట వర్గంలోని పేర్లుగాని, మరే ఇతర వివరాలుగాని తెలియడములేదు. ఇతర అనేక ఒప్పందాలతో పని భారంతో ఉన్న గిన్నెస్ దగ్గరకెవ్వరూ పోలేదు.

మహాత్ముని పాత్రను నిర్వహించేందుకొక భారతీయ నటుని యెన్నుకొనేందుకు యీ నిర్మాత నిర్ణయించవచ్చునని అనుకోబడుతున్నది.

అంతర్జాతీయోత్సవానికి గుజరాత్ వార్తాచిత్రాలు

గుజరాత్ రాష్ట్ర ప్రచార సంఘం వారు నిర్మించిన రెండు వార్తా చిత్రాలను అంతర్జాతీయ చలన చిత్రోత్సవములో ప్రదర్శించేందుకు ఢిల్లీకి పంపబడ్డాయి. శ్రీ విజయభట్ చే నిర్మించబడ్డ ఒక చిత్రం గుజరాత్‌లోని "భక్త కవులు" గూర్చి తీయబడింది. శ్రీ ప్రకాశ్ ఆరోరాచే తీయబడ్డ మరొక చిత్రం రాష్ట్రంలోని "శక్తి జనక ప్రాజెక్టుల"ను గూర్చి తీయబడ్డది.

కథా రచయిత: సత్యజిత్ రాయ్, చిత్రనిర్మాత: రమేశ్ నాయుడు

"మహానగర్" చిత్ర నిర్మాతగా, దర్శకుడుగా ఉండే శ్రీ సత్యజిత్ రాయ్ తాత్కాలికంగా నిర్మాణం చేసే ఉద్దేశాన్ని విరమించుకున్నారు. ఆయన యిటీవల డార్జిలింగ్ కు వెళ్ళారు. ఇక్కడ వీరుండే వారం రోజులలో ఇంకా నామకరణం కాని మరొక చిత్రానికి స్క్రిప్టు పూర్తి చేస్తారు. దీనిలో ఒక విశేషమేమిటంటే, యీ చిత్రానికి కథ శ్రీ సత్యజిత్ రాయ్ వ్రాస్తారు. దీనితో శ్రీ రాయ్ కథా రచయితగా చలన చిత్ర రంగంలో ఒక స్థానాన్ని ఏర్పరుచు కోబోతున్నారు.

ప్రఖ్యాత దక్షిణదేశ చలన చిత్ర నిర్మాతలు, సంగీత దర్శకులు అయిన శ్రీ రమేశ్ నాయుడు కలకత్తాలో ఒక బెంగాలీ చిత్ర నిర్మాణం చేసేందుకు యేర్పాట్లన్నీ చేశారు. ఈ చిత్రమునకు వీరే సంగీతం కూరుస్తారని వీరన్నారు. దీని కోసం ఈయన రవీంద్ర సంగీతం (పాటల) తోనూ, ఆధునిక బెంగాలీ సంగీతంతోనూ పరిచయం కల్పించుకున్నారని తెల్పారు వీరు. ఈ చిత్రాన్ని శ్రీ రమేశ్ నాయుడు, ఆర్. ఆర్. ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ కలసి నిర్మిస్తారు. అనేకులు చలన చిత్ర ప్రేక్షక హృదయాలను చూరగొన్న బెంగాలీ తారలకతోడు, ఈయన దక్షిణ దేశంలోని కొందరు తారలను కూడా యీ చిత్రంలో ప్రవేశపెడతారు.

తమిళం "హిట్" హిందీలో తయారు

"పసామలార్" అనే తమిళ చిత్రమును ప్రభురాం చిత్ర సంస్థ హిందీలో నిర్మించేందుకు యిక్కడ ప్రారంభించింది. అశోక్ కుమార్, దిలీప్ కుమార్, వహీదా రెహమాన్, మహమూద్‌లకు తమిళ భాషా చిత్రం శివాజీ గణేశన్, జెమినీ గణేశన్; సావిత్రి, తంగవేలుల కిచ్చిన పాత్రలను వరుసగా యిచ్చారు. హిందీ చిత్రమునకి శ్రీ భీంసింగ్ దర్శకత్వము వహిస్తున్నారు.

రాజకీయాలపైన కళ సాధించిన విజయం

చిట్టచివరకు మద్రాసు చలన చిత్ర కళ రాజకీయాలపైన విజయము సాధించింది.

మత విషయాలపైన తమకున్న అభిప్రాయాలకు విరుద్ధంగా భావప్రకటన చేసే వేషాలు ధరించేందుకు, పాత్రలు నిర్మించేందుకు ఒకప్పుడు ద్రావిడ మున్నేత్ర ఖజగం సానుభూతిపరులు, అనుచరులు అయిన శ్రీ ఎం. జి. రామచంద్రన్, ఎం. ఆర్: రాధా ఒప్పుకోలేదు.

ఇప్పుడు వెండితెరపైన శ్రీ ఎం. ఆర్. రాధా తలమీద పిలకతో, నొసట విభూతితో ఒక మత తత్వం గల వ్యక్తిగా కనిపిస్తాడు. నొసట విభూతి, మెడలో రుద్రాక్షమాల సదాచారయుక్తంగా కట్టిన ధోవతి యివన్నీ శైవ సాంప్రదాయాన్ని సూచిస్తాయి. ఇతడు మాంత్రికుడుగా: సాధువుగా, రాజపురోహితుడుగా త్రిపాత్రాభినయం తార అంజలీదేవి నిర్మించబోయే ఒక చిత్రంలో చెయ్యనున్నారు. "వల్లవన్ వర్యున్" అనే చిత్రంలో శ్రీ ఎం. జి. రామచంద్రన్ గడ్డం పెట్టుకొని దైవభక్తి పూరితమైన గేయాలను పాడుతున్నట్లు నటిస్తాడు. ఇలా వాళ్ళ చిత్ర జీవితములో వచ్చిన మార్పు వారి నమ్మకాల్లో మార్పు కలుగజెయ్యలేదనీ, మూఢ నమ్మకాలకు వారు ఇంకా వ్యతిరేకిస్తూనే ఉన్నారనీ వారు అన్నారు. ద్రావిడ మున్నేత్ర ఖజగం అనుచరుడుగా ఉంటూవచ్చిన శివాజీ గణేశన్ తరువాత దీనితో తన సంబంధాలను తెగదెంచుకొని భగవంతుడు, మతం- యీ రెంటిని గాఢంగా విశ్వసించే వ్యక్తి అయ్యారు. ఇంట్లో ఈయన విభూతి ధరిస్తారు. తరచు దేవాలయాలకు వెడుతుంటారు. కాంగ్రెసువారి భావాలతో సానుభూతి వహిస్తూ, పార్టీలో సభ్యుడుగా కాకపోయినప్పటికీ ఖద్దరు ధరిస్తున్నారు.

(నఫెస్)

పిల్లల అనుభవం ఇతివృత్తంగా ఫిలిం

విష్జిల్ డీన్ ది విండ్

ముగ్గురు పిల్లలు దూరప్రాంతంలోని వ్యవసాయ క్షేత్రంలో తండ్రి మేనత్తలతో కాపురం ఉంటూంటారు. పెద్ద పిల్ల కాలే-వయస్సు 13 సంవత్సరాలు. రెండో పిల్లవాడు జాన్-వయస్సు 10 సంవత్సరాలు. ఆఖరిపిల్లవాడు ఛార్లెస్. వయస్సు 6 సంవత్సరాలు.

ఒకరోజు ఒక వ్యవసాయ కూలీ కొన్ని పిల్లి పిల్లలను ఏటిలో పారవెయ్యాలని ఒక సంచీలో కట్టేస్తాడు- ఓ పాడ మాటు సుంచి అదంతా చూస్తూంటారు ఆ ముగ్గురు పిల్లలు- వ్యవసాయకూలీ ఏదో పని ధ్యాసలో ఉండగా ఆ గోతములను ఊడతీసి పిల్లికూనలను పెద్ద గిడ్డంగిలోనికి తీసుకుపోతారు.

పాపం ఆ కూనలగతేమిటని సాల్వేషన్ ఆర్మీ తాలూకు బాలికతో ఛార్లెస్ అంటాడు. ఏ సుక్రీస్తు సు నమ్మండి పిల్లికూనలను కాపాడుతాడు అని చెబుతుంది ఆ బాలిక.

ఆ తరువాత పిల్లలు గిడ్డంగి దగ్గరికి వెళ్ళేటప్పటికి గడ్డిమోపుమీద ఓ గడ్డం ఆసామి సొమ్మసిల్లి పడుకొని ఉంటాడు. ఆతనిమీదికి వంగి యెవరు నువ్వు అంటుంది కాలే. ఆ ఆసామి కొంచెం నిర్ఘాంతపోయి "ఏసుక్రీస్తు అంటాడు. నిజమనుకుంటారు పిల్లలు- హత్యచేసి తప్పించుకు తిరుగుతున్న నేరస్థుడు ఆ ఆసామి- ఆతనికోసం దేశమంతా గాలించుతుంటారు పోలీసులు. ఆ సంగతి తెలియక ఆ పిల్లలు రహస్యంగా ఆతనిని పోషించినతీరును చూస్తాము "విష్జిల్ డీన్ ది విండ్" చిత్రంలో.

ఇది చాలా కష్టతరమైన ఇతివృత్తం రిచర్డ్ అట్టెన్‌బరో, బ్రియాన్ ఫోర్బ్స్ తీసిన చిత్రం. మేరీ హాల్లిబెల్ నవలకు అనుకరణ యీ ఇతివృత్తం. చాలా వాస్తవంగా ఉంటుంది. దర్శకత్వం బ్రియాన్ ఫోర్బ్స్ షూటింగ్ అంతా ఉత్తర ఇంగ్లండ్‌లోని ఓకేంటిలో పిల్లలతో చేసినారు. ఫొటోగ్రఫీ చాలా బాగున్నది.

ది కిచెన్

బ్రిటన్‌లో కొత్తగా పేరు సంపాదించుతున్న నాటక రచయితలలో ఆర్నాల్డు వెస్కర్ ఒకరు. లండన్‌లోని ఒక పెద్ద హోటల్ వంటయింట్లో కొంతకాలం పనిచేసినాడు. ఆ అనుభవం ఆధారంగా "ది కిచెన్" నాటకం వ్రాసినాడు. ఆ నాటకం ఆధారంగా తీసిన "ది కిచెన్" సినిమా పర్యవేక్షణ-ఆర్నాల్డు వెస్కర్‌దే.

పొయ్యిలను రాజేసే దృశ్యంతో ప్రారంభమవుతుంది సినిమా. వంట వాళ్లూ ఏయిబ్రెన్‌లూ ఒకరొకరే వస్తారు వంట ఇంటికి. మధ్యాహ్న భోజన సమయానికి హడావుడి ఎక్కువవుతుంది. రకరకాల మనుషులు కనిపిస్తారు. భోజనం తరువాత వంట ఇంట్లో ప్రశాంతంగా ఉంటుంది. పురుషులందరూ నిద్రకు పడుతారు. నిద్రలో కలలు కలవరిస్తారు ఒకరు.

ఏమేమి కలలు వచ్చినయ్యో చెప్పమని అడుగుతాడు పీటర్. అంతటితో వంటఇల్లు ఐక్యరాజ్య సమితికి ప్రతిబింబమవుతుంది. సమస్యలూ పరిష్కారాలకోసం వ్యర్థప్రసంగాలూ ఎవరితోచినట్టు వారు మాట్లాడుతుంటారు. అంతలో విశ్రాంతివేళ అయిపోతుంది.

మళ్ళీ పని- అయితే ఈ రెండవ వంటలో అంత హడావుడి ఉండదు. కనుక మెలో డ్రామా ప్రారంభమవుతుంది. వెయిట్రెస్ మోసం చేస్తుంది పీటర్‌ను. తోటి పనివాడు ఎగతాళి చేస్తాడు. మతి పోతోంది పీటర్‌కు గాజు పలకలను పగలగొట్టి గోల ప్రారంభిస్తాడు పీటర్.

దర్శకుడు జేమ్స్ హిల్ స్క్రీన్ ప్లే-సిడ్నీ కోల్.

లారెన్స్ ఆఫ్ అరేబియా

"లారెన్స్ ఆఫ్ అరేబియా" నిర్మాత సామి స్పీజెల్ డైరెక్టర్ డేవిడ్ లీన్ "ది బ్రిడ్జి ఆన్ ది రివర్ క్వాయ్" తీస్తున్నారు. జోర్డాన్ ఎడారిలో వారిని సర్ ఆలెక్ గిన్నెస్ కలుసుకున్నాడు.

లారెన్స్ ఆఫ్ అరేబియా చిత్రాన్ని జోర్డాన్‌లో తయారు చేస్తున్నారు. 400మంది పనిచేస్తున్నారు ఆచిత్రంలో. చిత్ర పరిచయం;

శ్రీ కన్యకాపరమేశ్వరి మాహాత్మ్యం

జూపిటర్ వారిచే యీ సంవత్సరం నిర్మించబడ్డ మహత్తర పౌరాణిక చిత్రం శ్రీ కన్యకా పరమేశ్వరీ మాహాత్మ్యం. ఈ చిత్రం జంట నగరములలో నికింద్రాబాద్‌లోని రామకృష్ణ పిక్చర్సుచే త్వరలో విడుదల చేయబడుతున్నది. దీనిలో జెమినీ గణేశన్, పద్మిని, టి. ఆర్. రాజకుమారి, నంబియార్, యం. యన్. రాజ్యం నటించారు. శ్రీ వి. ఎస్. ఎ. స్వామి దీనికి దర్శకత్వం వహించారు. చిత్ర నిర్మాత శ్రీ జి. వి. నాగేశ్వర రావు. సంగీత దర్శకులు శ్రీ ఆర్. సుదర్శనం.

చార్ దివారీ

ఛాయ ధ్వనీ అందజేస్తున్న కృష్ణన్ చోప్రావారి "చార్ దివారీ" త్వరలో హైదరాబాదులోని ఎయిర్ కండిషన్ థియేటర్ జమ్మదులోను, జంట నగరాలలోని ఇతర ముఖ్య థియేటర్లలోను విడుదల చేయబడుచున్నది.

ఈ చిత్రంలో శకక్‌పూర్, నందా ప్రధాన భూమికలు నిర్వహించారు. స్త్రీ తన ప్రేమను స్వర్గతుల్యం చేయటము దీనిలో చిత్రింపబడినది- ఇంకా యీ చిత్రంలో మనోహన్ కృష్ణ, లీలాచిట్నీస్, నీరా మొదలైనవారు నటించారు- క్రిష్ణన్ చోప్రా దీనికి దర్శకత్వం వహించారు- సనీల్ చౌదరి సంగీత దర్శకత్వం నిర్వహించారు- శ్రీ శైలేంద్ర పాటలు కూర్చారు- .....

సూర్యునికంటె మూడురెట్లు వేడి

మాస్కో, అక్టో 8

జిల్లియన్, మండల్‌స్టామ్ అనే ఇద్దరు సోవియట్ శాస్త్రజ్ఞులు మెరుపు ఉష్ణోగ్రత 30,000 డిగ్రీల సెంటీగ్రేడ్ వుంటుందని నిర్ధారణచేశారు; ఇది సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతకు మూడురెట్లు ఎక్కువ. వారు ఉరుము యొక్క శక్తిని కూడా అంచనా వేశారు. ఉరుము బయలుదేరేచోటికి దగ్గరగా వున్నట్లయితే ఒక కర్ర ఇల్లుగాని "టెలిగ్రాఫ్ స్తంభంగాని కూలిపోవచ్చును.



జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

ఆకాశవాణిలో

హైద్రాబాదు-ఎ

గురువారం అక్టోబర్ 5

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6.35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీసంసార్ (ఉర్దూ) 1-30 రేడియోకళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 కలం-ఇ-షేర్, 7-30 కళ ద్వారా దేశీయ, ప్రసంగము 7-45 రాగము, జానం, వల్లవి, (మద్రాస్ నుండి రిలే) 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము, 8-45 సుబద్ధసంగీత్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయకావ్య కార్యక్రమము, 10-00 నిఖిల్ చెనర్జీ: నీశార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 లయ విద్యాసం. 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 ఎస్. రామకృష్ణ అయ్యర్, 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 ఎస్. రామకృష్ణ అయ్యర్, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్: 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అంతర్రాష్ట్రీయ గజదొంగ

3 వ తరగతి ప్రయాణీకులచే పట్టుబడ్డవైనం

ఘట్కేసర్, అక్టోబర్ 3

నడుస్తున్న రైళ్ళలో దోపిడీలు జరుపునట్టి అంతర్రాష్ట్రీయ దొంగల ముఠాకు సంబంధించిన ఒక వ్యక్తిని ఈ రాత్రి లక్నో-ఆగ్రా ఎక్స్ ప్రెస్‌లో 3 వ తరగతి ప్రయాణీకులు పట్టుకున్నారు. ప్రయాణీకులను దోచుకొనుటకు ఆ వ్యక్తి యత్నించగా ఒక ప్రయాణీకుడు చాకచక్యంతో లాపేటరీలో నిర్బంధించాడు. రైలు యిచటికి రాగానే అవ్యక్తి పోలీస్ కైవసం చేయబడ్డాడు.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 కాజా వెంకట సుబ్బారావు: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 గీతలహరి, 12-30 కార్మికుల కార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే) 1-00 కాజా వెంకట సుబ్బారావు నాదస్వరం 1-30 రేడియో కళాశాల: కదంబ కార్యక్రమము, 1-50 తె-వా, 2.00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 రాగం, జానం, వల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం. 9-30 జాతీయ కావ్య కార్యక్రమము, (హైద్రాబాద్ నుండి రిలే), 10-00 సంగీతవాటికాగీతాలు, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

పొడవును కొలువడానికి మెట్రిక్ పద్ధతి

1961 అక్టోబరు 1టవ తేదీ నుంచి అమలు

న్యూఢిల్లీ, అక్టో 3

1961 అక్టోబరు 1 వ తేదీనుండి దేశమంతటా పొడవును కొలవడానికి మెట్రికు కొలత సాధనాలను వుపయోగించాలని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించిన మీదట నిర్ణయించింది. ఇవి మీటరు కిలోమీటరు మొదలైనవి. మీటరు గజముకంటే సుమారు మూడంగుళాలు ఎక్కువ. దాన్ని వ్యవస్థీకృత పరిశ్రమలలో యీ మెట్రికు కొలత సాధనాలను వాడకం 1958 అక్టోబరు నుంచే అమలు పరుచబడింది. జవుళి మిల్లులు వస్త్రాల అమ్మకానికి యీ సాధనాలనే వాడుక చేస్తున్నాయి.

ప్రస్తుతం వాడుకలోవున్న గజము, తదితరకొలతలు 1962 అక్టోబరు1వరకు వాడుకలో ఉండటానికి అనుమతించబడింది. ఆ తరువాత చట్టరీత్యా వాటిని గుర్తించరు. 1961 ఏప్రిల్ 1వ తేదీ నుండి మెట్రికు ఘన పరిమాణ కొలత పాత్రలవాడకం కొన్నినిర్ణీత పరిశ్రమలలో వాడుకలో ఉన్నది. అప్పటి నుండి ఒక సంవత్సరం పాటు పాతవీ కొత్తవీ అమలులో ఉంటాయి. 1962 ఏప్రిల్ 1 వ తేదీ తరువాత మెట్రికు సాధనాలు మినహాగా ఇతరమైనవి ఆ ప్రాంతములో వాడుకలో వుండవు.

మెట్రికు కొలత పాత్రల వాడకం దేశంలో క్రమంగా ఎక్కువ చేయబడుతుంది. 1963 ఏప్రిల్ 1వ తేదీ నాటికి దేశమంతటా అవి నిర్బంధంగా వాడుక జేయబడుతాయి.

మెట్రికు పద్ధతి తూనికలు కొన్ని నిర్ణీత పరిశ్రమలలో 1961 అక్టోబరు నుండి వాడుకలోకి వచ్చాయి. 1962 ఏప్రిల్ 1 టవ తేదీనుంచి వాటివాడకము దేశమంతటా తప్పనిసరిచేస్తారు

—...

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం

భారత ప్రభుత్వం పరిగణిస్తుంది

క్రొత్త ఢిల్లీ, అక్టో 3 (నెహెన్)

అల్జీరియా తాత్కాలిక స్వతంత్ర ప్రభుత్వానికి చట్టరీత్యా అధికారము ఉన్నదని భారతదేశము అక్టోబరు చివరిరోజులలో గుర్తించగల అవకాశాలున్నవి. ఈ విషయముపైన తాత్కాలిక ప్రభుత్వపు పెద్ద శ్రీ బెన్ ఖేడాను, భారత ప్రభుత్వముతో సంప్రదింపులు జరిపేందుకుగాను భారత ప్రభుత్వము ఆహ్వానించింది. అక్టోబరు 20వ తేదీ నాటికి శ్రీ బెన్ ఖేడా యిక్కడికి రావచ్చు. మూడు నాళ్ళపాటు యిక్కడుండి ప్రధాని నెహ్రూతో చర్చలు జరుపుతారు. ఆ ఫ్రెంచ్ విషయాలకయి ఏర్పడ్డ భారత సంఘమువారియనను భారత దేశానికి ఆహ్వానించారు.

ములుగు తాలూకా రైతు కాంగ్రెస్

ములుగు, అక్టో 3

ములుగు తాలూకాలో రైతుల యిబ్బందులు మిక్కుటముగా వున్నవి. వాటిని పరిష్కరించు విషయములో తగిన సలహాల నొసంగుటకుగానీ సహాయపడుటకుగాని వీలగునట్లు ఈమధ్య వివిధ ప్రాంతముల రైతులు తాలూకా కాంగ్రెస్ కార్యాలయములో శ్రీ గోగినేని కృష్ణయ్య (గోవిందరావుపేట రైతు కాంగ్రెస్ అధ్యక్షులు) గారి అధ్యక్షతన సమావేశమై "తాలూకా రైతు కాంగ్రెస్"ను స్థాపించుకొన్నారు.

శ్రీయుతులు అక్కిరెడ్డి, సుబ్బారెడ్డి, గొంది వీరయ్య, కూనఆగయ్య, చెరుకూరి వెంకటరత్నం, కనకం దేవదాసు, చింతలపూడి ఆదిరెడ్డి వగైరా ప్రముఖులు యీ ములుగు తాలూకాలో రైతుల యిబ్బందులు వాటిని పరిష్కరించుకొనుటకై రైతు కాంగ్రెస్ యొక్క ఆవశ్యకతలను గురించి ప్రబోధించుచూ తాము గట్టిగాకృషి చేయగలమని సభికులకు వాగ్దానము చేసిరి. ప్రారంభమున యల్లా ప్రగడ కృష్ణమూర్తిగారు భారత జాతీయ కాంగ్రెస్ యొక్కకృషి. కాంగ్రెస్ రాజ్యపరిపాలన, పంచవర్షప్రణాళికల ద్వారా గ్రామాల అభ్యుదయానికై అది చేయుచున్న పనులు, రైతులసమస్యలు తీర్చుకొను విధానము మొదలగు విషయముల గురించి వివరీకరించిరి. అనంతరము తాలూకా రైతు కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలు జరుపబడినవి:

అధ్యక్షులు : సానికొమ్ము అక్కిరెడ్డి, ఉపాధ్యక్షులు : వి. సుబ్బరాజు, సంయుక్త కార్యదర్శులు : యల్లాప్రగడ కృష్ణమూర్తి, చింతలపూడి ఆదిరెడ్డి సభ్యులు: కనకం దేవదాసు, చెరుకూరి వెంకటరత్నం, గొంది వీరయ్య, కట్లకాయి రెడ్డి, సరికొండ మల్లయ్య, పోరికా లక్ష్మణ్, టి. లక్ష్మీనర్సయ్య. కార్యదర్శి వందన సమర్పణతో సమావేశం ముగించబడెను. ఈ సమావేశమునకు దాదాపు 60 మంది రైతు ప్రతినిధులు విచ్చేసిరి. తర్వాత జరిగిన కార్యవర్గ సమావేశములో ప్రారంభ ఖర్చుల నిమిత్తముసుమారు 125-0-0 పైకము విరాళములు వేయబడెను.

—...

ఆంధ్రను గురించి 'అంతా.....'

హైద్రాబాద్, అక్టోబర్ 3 (నెహెన్)

ఆంధ్ర రాష్ట్రము అవతరించిన దశవసంవత్సరాన్ని గుర్తుగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు ఒక "సమీర్" (ప్రత్యేక సంచిక)ను నవంబరు 1వ తేదీన ప్రచురింపనున్నది. రాష్ట్రములోని వివిధ రంగాలలోని విషయాలను సమగ్రంగా చర్చిస్తూ యూనియన్ చే ప్రచురింపబడే ప్రత్యేక సంచికలలో ఇది మొదటిది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకూ, ప్రణాళికల మంత్రి శ్రీ పి. రంగారెడ్డిగారికీ స్వాగతము చెప్పారు

— —

ఆదివారంకనక 70 మంది బ్రతికారు

న్యూయార్క్, అక్టోబర్ 3 (నెహెన్)

అది ఆదివారము అవడమువల్ల బోయింగ్ 707 విమానములోని 70 మంది ప్రయాణీకులు విమానపతనంలో మరణము తప్పించుకున్నారు. లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తూ ఇది ఒక సముద్ర తీరంగుండా సముద్రములోకి చొచ్చుకొనిపోయింది. వెంటనే అనేక విలాసపడవలు వచ్చి వీళ్ళున్న విమానంలోకి ఒక్కచిటికె నీరైనా ప్రవేశించకముందే వచ్చి ఒక నిమిషంలో వీళ్ళందరినీ రక్షించాయి. అది ఆదివారము కాకపోతే అక్కడ అన్ని పడవలుండియుండేవికావని ఒకఅధికారికమైన జాబులో వ్యాఖ్యానము చేశారు. గత సంవత్సరము అదే చోట ఒకలాక్‌హీడ్ ఎలెక్ట్రాయిలాగే అయి అరవైయిద్దరు మరణించారు.

ఇప్పుడు జరిగిన సంఘటనలో చనిపోయిన యేకైక వ్యక్తి 50 ఏండ్ల వయస్సులో ఉండిన జాక్‌లుటి అనే అతను. ఈయన గుండె ఆగి చనిపోయారు.

— —

కారుకొంటే సెలవుదినం

లండన్, అక్టోబర్ 3 (నెహెన్)

ఇక్కడి యొక మోటారు ప్రదర్శనకు ప్రారంభ సూచకంగా మోటార్ల అమ్మే ఒక వ్యాపారసంస్థ కార్లను కొనేవాళ్ళకు మెకిటరేనియన్ విల్లాలో ఒక విలాస దినాన్ని ఆశపెడుతున్నది.

'జెనిత్ మోటార్స్ లిమిటెడ్' అనే సంస్థ రు. 1000 లు దాచాపు ఖరీదుచేసే ఫోర్డ్ కన్వర్టిబిల్ కారును కొనేవాళ్ళకు కుటుంబముతోసహా శీతాకాలములోగాని, వసంతకాలములోగాని ఫ్రాన్సు, స్పెయిన్ లేదా ఇటలీలలో విలాసదినము గడిపేందుకేర్పాట్లు చేస్తుంది. ఇంగ్లీషు చానెల్ పైగా విమానంపైన కారుకూ, కారు ప్రయాణీకులకు యేర్పాట్లు చేయబడతాయి.

దొంగనిలువలు, అధిక లాభాలను నివారించాలి

ప్రజలకు గవర్నరు ఉద్బోధ

నల్గొండ, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ 1961 సెప్టెంబరు 28 వ తేదీనుండి నల్గొండ పర్యటనను ప్రారంభించారు. సెప్టెంబరు 28 వ తేదీనఉదయం 9-30 గంటలకు భోనగిరి వచ్చారు అక్కడ వారని జిల్లా అధికారులకు ఇతరుల ప్రముఖులకు పరిచయంచేశారు. వివిధస్థానిక సంఘాల ప్రతినిధులను ఇంటర్వ్యూలు ఇచ్చిన పిదప గవర్నరు పంచాయతీ, సమితి కార్యాలయానికి వెళ్ళారు. పంచాయతీ సమితి అధ్యక్షులు, మునిసిపల్ కమిటీ, సహకార బ్యాంకుల అధ్యక్షులు, వారికి స్వాగతప్రసంగాలను సమర్పించారు. సహకారరంగంలో ఉత్తమమైన కృషిసల్పిన వారికి గవర్నరు మూడేండ్ల రోలింగుషీల్డులనుబహూకరించారు. సంఘసభ్యులలో కొందరికి పెండ, బంగారు పతకాలను కూడా బహూకరించారు. సహకార సంఘాలలో మదుపుపెట్టిన 10 మంది వ్యక్తులకు తమభాగం పైవచ్చిన లాభాలను గవర్నరు అందజేశారు.

ప్రాజెక్టులపై మదుపు

అక్కడి జనసమూహాన్ని ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ పంచాయతీ సమితులు తమశక్తి సామర్థ్యాలను ప్రజా క్షేమానికి వినియోగించాలన్నారు. "చేతివృత్తులనూ వ్యవసాయాన్నీ అభివృద్ధి చేయాలి, శీఘ్రంగా వారి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం సాయశక్తులా ప్రయత్నిస్తుంది, ఈ జిల్లాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించబడుతున్నది. కాని అది యీ జిల్లాకు అంత ఎక్కువగా ఉపకరించదని చాలామంది అసంతృప్తి వెల్లడిస్తున్నారు. వారు అలా అభిప్రాయపడరాదని ప్రభుత్వం ఉద్బోధిస్తున్నది. వీనినిగురించి విశాలముగా ఆలోచించాలి. ప్రాజెక్టుల కొరకు వినియోగింపబడుతున్న ప్రజాధనాన్ని ఒక పవిత్రధర్మనిధిగా చూడాలి. జిల్లాలు, ప్రాంతాలు అనే విచక్షణలేకుండా ఇది అందరి సంక్షేమానికి వినియోగించాలి." అని గవర్నరు అన్నారు.

తరువాత సాయంత్రం 8-40 గంలకు సినిమాహాలువద్ద జరిగినబహిరంగ సభలో మాట్లాడుతూ దేశంలోని ఏ వ్యక్తికూడా తన ధర్మ నిర్వహణలో ఏమరకుండా ఉండాలన్నారు. దొంగ నిలువలనుగురించిచెప్తూ అది చాలా నిచకార్యమని అవినీతిలోకల్లా అధమమైనదని అన్నారు. అటువంటివారు శాముచేసినదానికి ఘోరమైన శిక్ష అనుభవింపక తప్పదన్నారు. చక్కెర మీద కంట్రోలును తీసివేసేవిషయమై మాట్లాడుతూ యీ అవకాశాన్ని తీసుకొని అకమంగా చక్కెరధరలను పెంచేప్రయత్నాలు చేయవద్దని శ్రీ సచార్ హెచ్చరించారు. అటువంటిదేదైనా నిజంగాజరిగితే అది దొంగతనం కంటేకూడా ప్రమాదకరమైన అపరాధం అనన్నారు. అటువంటి అవినీతిపరులను నిర్మూలించవలసిందిగా ప్రజలను ఉద్బోధించారు.

యువజనులని ఉద్దేశించి మాట్లాడుతూ ఒక బలమైన దేశంగా ఏర్పడేందుకు తమదేశ గౌరవాన్ని గొప్పదనాన్ని, హోదాను నిలబెట్టేందుకుగాను, నేటి యువజనులు తమ ఆరోగ్యాన్ని సక్రమంగా కాపాడుకోవాలని ఆయన సలహానిచ్చారు.

— —

కాంగ్రెసు వ్యవస్థా విషయాలు

పి.సి.సి. అధ్యక్షులు కార్యదర్శుల సమావేశములో చర్చ

మధురై, అక్టోబరు 3

కాంగ్రెసు వ్యవస్థా విషయాలపై వివిధ పి.సి.సి. లు అందచేసిన రిపోర్టుల ప్రాతిపదికపై ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు కార్యదర్శులు నేటి ఉదయము చర్చల ప్రారంభించారు. కేరళ పి.సి.సి అధ్యక్షులు గోవిందన్ నాయర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెలాఖరులోగా కేరళ పి.సి.సి. తన పార్లమెంటు అభ్యర్థుల లిస్టును అందచేయగలదని తెలిపారు.

ఇతరపార్టీలతో ఎన్నికల సర్దుబాట్ల గూర్చి ఏమైనా చర్చించారా? అని ప్రశ్నించగా ముస్లింలీగ్‌కు సంబంధించినంతవరకు అది పూర్వచరిత్రేనని అన్నారు.

—...

షోంబేవేసిన మరోఎత్తు

ఎలిజబత్‌విల్లి, అక్టోబరు 3

కటాంగా అధ్యక్షులు ప్రెసిడెంట్ షోంబే సైన్యములోని విదేశీ అధికారులంతా సివిలియన్ అధికారులయిపోయారట.

నిన్న జాడోట్‌విల్లిలో బాయిటర్ విలేఖరి షోంబే సైన్యములో పనిచేసే ఫ్రెంచి కాప్టెన్ హెండర్సన్‌గాల్‌ను కలుసుకోగా తాను ఒక గనిలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నటులు తెలిపాడు. ఇదే విధముగా మిగతా తెల్లసైనికులంతా సివిలియన్ ఉద్యోగులుగా మార్చబడినారట.

వాణిజ్య వాసనాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఆగస్టు 3

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు విత్తనం	58-00 61-50
గుజ్జలు	61 00 68-00
నెం 19 నెంబర్లు	58 00 62.00
దొడ్డు విత్తనం	55-00 56-50
గర్కులు	54.00 56-00
వానకరాంలు	58-50 62-00
బంగారుతీగెలు	63.00 68-00
గొట్టెవిత్తనం	47-00 51-00
24 నెంబర్లు	66-00 67-50
ఎస్.కె.కె. విత్తనం	65-00 63-50
కొత్తసాంబర్లు	67-00 77-00
పాతసాంబర్లు	70-00 78-00
కుసుమ విత్తనం	60.00 61-50
పచ్చజొన్నలు	27-00 29-00
చట్టిజొన్నలు	85-50 88-50
తెల్లజొన్నలు	85-50 83-50
పసుపు	114-00 118.00
కందులు పెద్దవి	42-00 44 50
కందులు చిన్నవి	85 00 83-50
మినుములు	47 00 49-50
సెనగలు	43 00 46-00
పెసలు	85-00 88.50
వులవలు	82-00 83-00
బెల్లం	26-00 27-00
మిరపకాయలు	80-00 189-00
చింతపండు	65-00 105-00
వుల్లిగడ్డ	85-00 46-00
యెల్లిగడ్డ	75 00 90-00
తెల్లమవ్వులు	97-00 111.00
ఆముదాలు	65-00 66-00
ధనియాలు	60 00 69-00
కుసుమలు	41-50 44-00
యిలాతివల్కు పెద్దది	115-00 118.00
యిలాతికాయసుగంధి	60-00 62-00
బన్సి గోధుమలు	51 00 57-00
శర్బతి గోధుమలు	46-00 50-00
పత్తిగింజలు	27-00 82-00
కందిపప్పు పెద్దది	58.00 60-00
కందిపప్పు చిన్నది	50-00 58-00
సెనగపప్పు	47-50 54-00
మినుపపప్పు	69-00 72.00
పెసరపప్పు	52.00 54-00
వల్కునూనె 10 కిలో	19-50
కల్నివిండి	24 00 24.25
నువులు	36-0-0 40-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువాగ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

...—

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంలో ప్రాతినిధ్యం

ప్రధానికి వివిధ ప్రతినిధి వర్గాల నివేదన

హైద్రాబాద్, అక్టోబరు 3

ప్రధాని నెహ్రూ నేడు బేగంపేట విమానాశ్రయములో కొద్దిసేపు ఆగినప్పుడు మహిళా ఎం.ఎల్.ఏ. లు, ఐ.ఎన్.టి.యు.సి. వర్కర్లు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ ప్రతినిధివర్గాలు రాలిశాయి వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయించడములో తమ తమ వర్గాలకు తగు ప్రాతినిధ్యము ఇవ్వబడాలని వీరు ప్రధానినెహ్రూను కోరారు.

సిక్కుల ఆరోపణల విచారణ

ఈ నెలాఖరు లోగానే కమిషన్ ఏర్పాటు

హైద్రాబాద్, అక్టోబరు 3

సిక్కులపట్ల వివక్షత చూపబడుతున్నదన్న ఆరోపణల విచారణకు ప్రభుత్వము ఈ నెలాఖరులోగానే కమిషన్‌ను నియమించగలదని కేంద్ర హోంమంత్రి శ్రీలాల్‌బహదూర్ శాస్త్రి తెలిపారు.

జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను

ఆరవవార్షిక సమావేశంవివరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను ఆరవ వార్షిక సమావేశం యిక్కడ జరిగింది. కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. రంగనాథన్ అధ్యక్షతవహించారు.

డైరెక్టర్లనివేదిక, 1960-61 వ సంవత్సరపు యీ కార్పొరేషను తాలూకు ఆడిట్ చేయబడినఆయ, వ్యయపట్టిక, లాభ, నష్టపట్టిక ఆమోదించబడ్డాయి.

ఈకార్పొరేషను 1961 మార్చి 31 నాటికి జరపవార మిల్లులకు మొత్తం రు. 6 82 కోట్లూ, వత్తి మిల్లులకు మొత్తం రు. 12.78 కోట్లూ అప్పులు మంజూరుచేసిందని యీసమావేశంలో వెల్లడించబడింది, కర్బన రసాయనిక ముడిఫిల్ము ఔషధాల, ఉత్పత్తి పరిశ్రమలలో సమీకాలాలలో ప్రగతి సాధించబడింది. హిందూస్థాన్ ఆర్గానిక్ కెమికల్స్ లిమిటెడ్ అనే ఒక కొత్త ప్రభుత్వకంపెనీ కొంకాయిలో నెలకొల్పబడింది. పౌషధోత్పత్తి పథకాలను ఢిల్లీలోనిఇండియన్ డ్రగ్ అండ్ ఫార్మసూటికల్ కలిమిటెడ్ సంస్థ అమలు జరుపుతోంది.

భారీఇంజనీరింగు రంగంలో కూడా పమీక్షాశాలంలో ప్రగతి సాధించబడిందని ప్రాథమికపరిశీలనలవల్ల తేలింది. హంగేరియన్ ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వంజరిపిన చర్చలఫలితంగా హంగేరియన్ భాగస్వామ్యంతో అల్యూమినియంలోహం తయారీకి ఒక యంత్రాగారంస్థాపనకు అంగీకారం కుదిరింది. ఇందుకుసంబంధించిన ప్రాథమిక సాంకేతికవాణిజ్య, ఆర్థికసంప్రదింపులు జరుగుతున్నాయి.

ఈ కార్పొరేషను ఆధ్వర్యం క్రింద ఒక సాంకేతిక సలహాశాఖ ఏర్పాటు చేయబడింది, అమూల్యమైన సహాయం అందచేసినందుకుగాను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి యీ కార్పొరేషను అధ్యక్షులు, శ్రీ కె. సి. రెడ్డికి, ఉపాధ్యక్షులు శ్రీ మనూభాయ్ షాహ యీ సమావేశం ధన్యవాదాలు తెలియజేసింది.

రాష్ట్రములో శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన

ప్రస్తుతానికి వాయిదా

హైద్రాబాద్, అక్టోబర్ 3

తనకుమారుడు అకస్మాత్తుగా జబ్బుపడటమువల్ల శ్రీమతి ఇందిరాగాంధి నాగార్జునసాగర్, వరంగల్, కరీంనగరు, నల్లగొండజిల్లాల పర్యటనను రద్దు చేసుకున్నదని తెలుపబడుచున్నది.

కస్తూరిబా ట్రస్టు ప్రాంతీయ ప్రతినిధి శ్రీమతి జ్ఞానకుమారి హైదరాబాదు ఈసమాచారాన్ని వెల్లడిచేసింది.

—

నీలకంఠ కళానికేతనం

వార్షికోత్సవ కార్యక్రమం

అలియాబాదులోని నీలకంఠ కళానికేతనం 5వవార్షికోత్సవం ఈ నెల 2వతేదీ సాయంత్రం స్థానిక శారదా స్మారక మందిరంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీమతులు మహిళాదేవి విద్యాలంకృత, ఖతీజాఆలం ఖుండుమేరీ, శ్రీ వెలిమాటి రమేశ్ చౌదరి ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

ఈ సందర్భంలో ఉదయం జరిగిన సాహిత్యగోష్ఠికి టాగిడుగు సీతాపతి అధ్యక్షతవహించారు; డా॥ దివాకర్ల వెంకటావధాని, శిరోమణి నూకల సత్యనారాయణశాస్త్రి, శ్రీ వి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

1961 అక్టోబరు 5 నుండి ప్రారంభం

సిసిల్ బి. డి మిల్స్:

శామ్‌సన్ & డెలిలా

తా: విక్టర్ మాచ్యూర్, హెడీలామర్.

ప్లాజా సినిమా- సికింద్రాబాద్.

[Sereen]

4 వ సంయుక్త వారం!

పద్మినీ పిక్చర్సు వారి:

రాణీ చెన్నమ్మ

(తెలుగు)

అశోక్ మనోహర్ మార్కండేయ

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

—జగత్ పిక్చర్స్ విడుదల.

6-10-1961 శుక్రవారం గొప్ప విడుదల

బాలాజీ ఫిలిమ్స్

యోధానయోధులు

(తెలుగు)

తా: ఎస్. వరలక్ష్మి, రాజరి, పి. ఎస్. వీరప్ప, ఎస్. ఎస్. రాజేంద్రన్, కమలాలక్ష్మణ్.

రీగల్ & రాహత్‌మహల్

హైదరాబాద్. ముషీరాబాద్.

మనోహర్- సికింద్రాబాద్.

లక్ష్మి-వరంగల్. శ్రీప్రభాత్-నిజామాబాద్.

—వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

శ్రీ ప్రొడక్షన్స్ ఉత్తమ చిత్రం!

శాంతినివాసం

తా: నాగేశ్వరరావు, రేలంగి, కాంతారావు, రాజసులోచన, దేవిక.

4-10-61 నుండి అలంకార్ సికింద్రాబాదు.

6-10-61 నుండి అశోక్ హైద్రాబాదు.

రెండు థియేటర్లలో ఆటల సమయాలు: 2-45, 6-00 మరియు 9-30 గం॥



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రం 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1. మహబూబ్‌నగర్ జిల్లాలో వనపర్తి బుద్దారం రోడ్డుపై మెటలింగు పని చేయడము.	K2	రూ. 3910/-	రూ. 12-24	16-10-61	9-10-61 నుండి 14-10-61
2. మహబూబ్‌నగర్ జిల్లాలో వనపర్తి గోపాల్‌పేట, బుద్దారం రోడ్డుపై మెటలింగ్ పని చేయడము.	K2	రూ. 8495/-	రూ. 12-24	,,	,,
3. మెదక్ జిల్లాలో సంగారెడ్డి తూప్రాన్ రోడ్డు మైలు 15/0 నుండి 24/0, రెండవ భాగములో చిన్న మరియు మధ్యతరహా వంతెనల నిర్మాణము.	K2	రూ. 4305/-	రూ. 29-46	,,	,,
4. మెదక్ జిల్లాలో సంగారెడ్డి తూప్రాన్ రోడ్డు మైలు 24/0 నుండి 30/0, రెండవ భాగములో చిన్న మరియు మధ్యతరహా వంతెనల నిర్మాణము.	K2	రూ. 5895/-	రూ. 25-50	,,	,,
5. నల్లగొండ జిల్లాలో నక్రేకల్లు వజీరాబాద్ రోడ్డు మైలు 2/3 లో చిన్నపాలేరు నదిపై వంతెన నిర్మాణము.	K2	రూ. 10855/-	రూ. 32-64	,,	,,
6. నల్లగొండ జిల్లాలో నక్రేకల్లు వజీరాబాద్ రోడ్డు మైలు 21/4లో, చిత్రపాకవాగుపై కాజువే (Causeway) నిర్మాణము.	K2	రూ 4540/-	రూ. 23.46	,,	,,

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకముపన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

సం॥ ఎ. రంగస్వామి

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., మెదక్‌సర్కిల్, హెడ్‌క్వార్టర్ హైద్రాబాద్.

ప్రభుత్వోద్యోగుల నియామకాలు

ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథాల ముద్రణాలయం

హైద్రాబాద్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అజమాయిషీలో ఉన్నది)

ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథాల ముద్రణాలయంలోని ఈ క్రింద తెలిపిన శాశ్వతోద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతపు స్కేలు వాని తెదురుగా చూపబడినది. నిబంధనల ప్రకారం అలవెన్సులు అదనం. ప్రస్తుతానికి ఈ ఉద్యోగాలు శాశ్వతికమే కాని పొడిగింపబడ వచ్చును.

ఆఫ్‌సెట్ మెషీన్ సెక్షన్

1. జనరల్ సూపర్వయిజర్ (శాఖ 1): స్కేలు:- రూ. 150-7½-210-10-250 అర్హతలు: (i) ఇండియాలోగాని, విదేశాలలోగాని గుర్తించబడిన సంస్థనుంచి ప్రింటింగ్‌లో డిప్లొమా, లేక సర్టిఫికెట్ ఉండాలి.
   (ii) అన్నిరకములైన ఆటోమాటిక్ ఆఫ్‌సెట్ యంత్రాలను నడపగలిగి వాటిని గురించి ఉద్యోగులకు శిక్షణనిచ్చే సామర్థ్యం ఉండాలి.
   (iii) ఏ భారీ ముద్రణ సంస్థలోనైనా ఆఫ్‌సెట్ మెషిన్ సెక్షన్ సూపర్వయిజర్‌గా కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి.
2. ఆఫ్‌సెట్ అసిస్టెంట్ (శాఖ 1): స్కేలు:- రూ. 90-4-110-5-150-7½-180 అర్హతలు: (i) ఇండియాలోగాని, విదేశాలలోగాని గుర్తించబడిన ఏ సంస్థనుంచి అయినా ప్రింటింగ్‌లో డిప్లొమాగాని, సర్టిఫికెట్‌గాని పొంది ఉండాలి.
   (ii) జనరల్ సూపర్వయిజర్ మాదిరి.
   (iii) భారీ సంస్థలో ఆఫ్‌సెట్ మెషిన్ రూమ్ సూపర్వయిజర్‌గా కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండాలి.

గమనిక:- అధిక అనుభవం ఉన్నవారిపట్ల పై రెండు ఉద్యోగాలలోని మొదటి పరతు సడలించబడును.

3. సీనియర్ మెషిన్ మైండర్ (శాఖ 1): స్కేలు:- రూ. 85-3-10^-4-120.
   (i) రోజుకు 18,000 నుంచి 20,000 ఇంప్రెషన్లతో ఫుల్ ఆటోమాటిక్ సింగిల్ మరియు మల్టీ కలర్ ఆఫ్‌సెట్ మెషిన్లను నడపగల సామర్థ్యం ఉండాలి.
   (ii) ఫుల్ ఆటోమాటిక్ ఆఫ్‌సెట్ మెషిన్ల మెకానిజంతో పరిచయం ఉండాలి.
   (iii) ఆఫ్‌సెట్ మెషిన్లపై కనీసం 7 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం కావాలి.
4. డిటో (శాఖ 1) స్కేలు: రూ. 62-3-92-4-100.
   (i) (ii) పరతులుపై 3 వ దాని మాదిరే.
   (iii) ఆఫ్‌సెట్ మెషిన్లపై కనీసం 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
5. జూనియర్ మెషిన్ మైండర్సు: (శాఖలు 5) స్కేలు: 50-2-64-3-85.
   (i) (ii) పరతులు: 3వ దాని మాదిరి.
   (iii) ఆఫ్‌సెట్ మెషిన్లపై 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
6. మెషిన్ అటెండెంట్: (శాఖలు 6) స్కేలు: 30-1-45.
   (i) ఆటోమాటిక్ ఆఫ్‌సెట్ మెషిన్ల ఆయిలింగ్, క్లీనింగ్ తెలిసి వుండాలి బ్లాంకెట్‌లను, ప్లేటులను తొలగించడంకూడా తెలియాలి.
   (ii) ఆఫ్‌సెట్ మెషిన్‌ను నడపడంలో మెషిన్ మైండర్‌కు సహాయపడే సామర్థ్యం ఉండాలి.
   (iii) ఒక సంవత్సరం ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.

ప్లేట్ మేకింగ్ సెక్షన్

1. సూపర్వయిజర్: (శాఖ 1) స్కేలు: 150-7½-210-10-250.
   (i) ఇండియాలోగాని, విదేశాలలోగాని గుర్తించబడిన సంస్థనుంచి ప్రింటింగ్‌లో డిప్లొమాగాని, సర్టిఫికెట్ గాని పొందివుండాలి.
   (ii) సంపూర్ణ ఫొటో లిథో పరికరాలను నిర్వహించగలిగి, అపరేట్ చేయగలిగి వుండాలి.
   (iii) రిజిస్టర్డ్ మార్కులకోసం ఫిల్ముల పేస్టింగ్‌చేసే సామర్థ్యం వుండాలి. మల్టీకలర్ వర్క్‌లో కీ-షీట్లను తయారుచేసే సామర్థ్యం కావాలి.
   (iv) అల్యూమినిన్, డీప్-ఎట్స్, బై-మెటలిక్ ప్రాసెస్‌లలో సూపర్వయిజ్‌చేసి ఉద్యోగులకు శిక్షణ గరిపే సామర్థ్యం వుండాలి. ప్రాసెస్‌కు అవసరమగు కెమికల్స్, సొల్యూషన్స్ తయారుచేయడంలో అనుభవం వుండాలి.
   (v) ఏదయినా భారీసంస్థలో ఫొటో లిథో సెక్షన్ కెమేరాలపై సూపర్వయిజరుగా కనీసం 5 సంవత్సరాల అనుభవం వుండాలి.
2. అసిస్టెంట్ సూపర్వయిజర్: (శాఖ 1.) స్కేలు: 90-4-110-5-150-7½-180.
   (i) నుంచి (iv) వరకు సూపర్వయిజర్ కుండవలసిన అర్హతలు ఉండాలి.
   (v) ఫొటో లిథో సెక్షన్‌లో సూపర్వయిజర్‌గా కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండాలి.

గమనిక:- అధికానుభవం గలవారిపట్ల పై ఉద్యోగార్హతలలోని 1వ అంశం సడలించ బడును.

3. సీనియర్ మెషిన్ మైండర్: (శాఖ 1) స్కేలు: 50-2-64-3-85.
   (i) అన్నిరకములైన ప్లేట్ కోటింగ్ విర్లర్స్, వాక్యూమ్ ప్రింటింగ్ ఫ్రేమ్ మరియు ఆర్క్‌లాంప్‌లను అపరేట్ చేయగలిగి, ప్లేట్ మేకింగ్, ప్లేట్ గ్రెయినింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా నిర్వహించి అపరేట్ చేయగలిగి ఉండాలి.
   (ii) ప్లేట్ మేకింగ్, ప్లేట్ గ్రెయినింగ్‌లలో ఉపయోగించే కెమికల్స్‌తో సంబంధం కలిగి ఉండాలి.
   (iii) పై సెక్షన్‌లో 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
4. జూనియర్ మెషిన్ మైండర్: (శాఖ 1) స్కేలు: 41-2-65.
   (i) మరియు (ii) అర్హతలు 3వ దాని (3) మాదిరే.
   (iii) ప్లేట్ మేకింగ్ సెక్షన్‌లో 2 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
5. అక్జిలరీ హాండ్: (శాఖ 1) స్కేలు: 30-1-45.
   (i) ప్లేట్ మేకింగ్‌కు సంబంధించిన పరికరాలను అపరేట్ చేయగలిగి, ప్రాసెస్‌లో మెషిన్ మైండర్స్‌కు సహాయపడగలిగి ఉండాలి.

ప్రాసెస్, డార్క్‌రూమ్, బ్లాక్ మేకింగ్ సెక్షన్.

1. ఆర్టిస్ట్: (శాఖ 1) స్కేలు: 90-4-110-5-150-7½-180.
   (i) చిత్రలేఖనంలో గుర్తించబడిన ఏ సంస్థనుంచైనా డిప్లొమాపొంది ఉండాలి.
   (ii) హాఫ్‌టోన్, లైన్ బ్లాకులకు సంబంధించిన నెగెటివ్, పాజిటివ్‌లను రీ-టచ్ చేయగలిగి ఉండాలి.
   (iii) కలర్ స్కిమ్స్, కలర్ సెపరేషన్ వర్క్, కెమెరాలతో సంబంధం కలిగి ఉండాలి
   (iv) కలర్ వర్క్‌కోసం అన్నిరకములైన మాస్క్‌లను తయారు చేయగలిగి, అన్ని రకములైన డెన్సిటో మీటర్స్‌ను అపరేట్ చేయగలిగి ఉండాలి
   (v) 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
2. అసిస్టెంట్ ఆర్టిస్ట్: (శాఖ 1) స్కేలు: 62-3-92-4-100
   (i) నుంచి (iv) వరకు పైదాని మాదిరే.
   (v) 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
3. ప్రాసెస్ కెమెరామెన్ (శాఖ 1): స్కేలు: 120-5-140-7½-200.
   (i) గుర్తించబడిన ఏ సంస్థనుంచైనా ప్రింటింగులో డిప్లొమా లేక సర్టిఫికెట్ పొంది ఉండాలి.
   (ii) ఆఫ్‌సెట్ ఫుల్లీ ఆటోమేటిక్ కెమెరాలోని అన్ని రకాలను నిర్వహించి అపరేట్ చేయగలిగి ఉండాలి. ప్రాసెస్ బ్లాక్ మేకింగ్‌ను, బ్లాక్ మేకింగ్‌లో ఉపయోగించే అన్ని రకాల పరికరాలను అపరేట్ చేయగలిగి ఉండాలి.
   (iii) వెట్, డ్రై ప్లేట్లు, కట్ ఫిల్ముల్లను ఎక్స్‌పోజ్, డెవలపింగ్ చేయడంలో ప్రాక్టికల్ అనుభవం ఉండాలి. కలర్ ట్రాన్స్‌పరెన్సీస్‌తో పాటు ఆర్టిస్ట్స్ ఒరిజినల్స్ నుంచి కలర్ సెపరేషన్‌ను చేయగలిగి ఉండాలి ఆప్టిక్స్, ఫిల్టర్స్, మాస్కింగ్, రివర్స్ ప్రాసెస్ మొదలైన వాటిలో పరిజ్ఞానం ఉండాలి.
   (iv) హారిజంటల్ మరియు వర్టికల్ కెమెరాలపై సూపర్వయిజ్‌చేసి, వాటిపై ఉద్యోగులకు శిక్షణ నివ్వగలిగి ఉండాలి.
   (v) ఆఫ్‌సెట్, బ్లాక్ మేకింగ్‌లోని కెమెరా సెక్షన్ సూపర్వయిజన్‌లో 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
   (vi) కలర్ వర్క్‌కోసం అన్నివిధములైన మాస్క్‌లను తయారు చేయగలిగి డెన్సిటో మీటర్స్‌ను నిర్వహించి అపరేట్ చేయగలిగి ఉండాలి.
4. అసిస్టెంట్ కెమెరామెన్ గ్రేడ్ I (శాఖలు 2): స్కేలు: 90-4-110-5-150-7½-180 అంశాలు (i) నుంచి (iv) వరకు పైదాని మాదిరే.
   (v) ఆఫ్‌సెట్, బ్లాక్ మేకింగ్‌కు సంబంధించిన కెమెరా సెక్షన్‌లో 4 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
5. అసిస్టెంట్ కెమెరామెన్ గ్రేడ్ II (శాఖలు 2): స్కేలు: 62-3-92-4-100.
   (i) నుంచి (iii) వరకు ప్రాసెస్ కెమెరామెన్‌వలె.
   (iv) అన్నిరకాల కెమెరాలను అపరేట్ చేయడములో 3 సంవత్సరాల అనుభవము ఉండాలి.
6. ప్రాసెస్ అపరేటర్: (శాఖ 1) స్కేలు: 90-4-110-5-150-7½-180.
   (i) ప్రింటింగ్‌లో డిప్లొమాగాని, సర్టిఫికెటుగాని ఉండాలి.
   (ii) ప్రాసెస్ బ్లాక్ మేకింగ్‌లో ఉపయోగించే అన్నిరకాల కెమెరాలను, అధువాతన యంత్రాలను, పరికరాలను అపరేటు చేయగలిగి ఉండాలి.
   (iii) ప్రాసెస్ బ్లాక్ మేకింగ్‌లో కెమికల్స్, కలర్ సెపరేషన్, మాస్కింగ్, డెవలపింగ్, రీ-టచింగ్ మొదలయినవాటితో సంబంధము గలిగి ఉండాలి.
   (iv) ప్రాసెస్ బ్లాక్ మేకింగ్‌లో ఉద్యోగులకు శిక్షణ నివ్వగలిగి సూపర్వయిజ్ చేయగలిగి ఉండాలి.
   (v) ప్రాసెస్‌లో 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
7. హెలియో ప్రింటర్సు: (శాఖలు 2) స్కేలు: 62-3-92-4-100.
   (i) అల్యూమినిన్, డీప్-ఎట్సు, బై-మెటలిక్ ప్రాసెస్‌లలో ప్లేటు మేకింగ్‌తోను, ప్రింటింగ్ డౌన్ ఫ్రేమ్స్‌తోను పరిచయము కలిగి ఉండాలి.
   (ii) ప్లేటుమేకింగ్, ప్రింటింగ్ డౌన్‌ఫ్రేమ్, ప్లేటు గ్రెయినింగ్‌కు సంబంధించిన సాధనాలను, డార్క్‌రూమ్, బ్లాక్ మేకింగ్ సాధనాలను అపరేటు చేయగలిగి ఉండాలి.
   (iii) ఫొటోలిథో, బ్లాక్ మేకింగ్ ప్రాసెస్‌లకు కెమికల్స్‌ను తయారు చేయగలిగి ఉండాలి.
   (iv) రిజిస్టర్ మార్కులతోసము ఫిల్ముల పేస్టింగ్ చేయగలిగి ఉండాలి.
   (v) ఏదైనా భారీ ప్రింటింగ్ సంస్థలో 5సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
8. ప్లేటు-ప్రింటర్ మరియు ఎచర్: (శాఖ 1) స్కేలు: 50-2-64-2-85.
   (i) అల్యూమినిన్, డీప్-ఎట్సు, బై-మెటలిక్ ఎట్చింగ్ ప్రాసెస్‌కు స్వయముగా ప్లేటులను తయారు చేయగలిగి ఉండాలి.
   (ii) ప్లేటు గ్రెయినింగ్‌తో పరిచయము కలిగి ఉండాలి.
   (iii) ఏదైనా భారీ ఆఫ్‌సెటు ప్రింటింగ్ ప్రెస్‌లో ప్లేటు గ్రెయినింగ్, ప్లేటు మేకింగ్ 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
9. ఇంటెన్సిఫయర్: (శాఖ 1) స్కేలు: 41-2-65.
   (i) అల్యూమినిన్, డీప్ఎట్సు, బై-మెటలింగ్ ప్రాసెస్‌లో పరిచయము కలిగి ఉండాలి.
   (ii) ప్లేటుమేకింగ్, ప్లేటు గ్రెయినింగ్‌తో పరిచయము ఉండాలి.
   (iii) ఏదైనా ఆఫ్‌సెటు ప్రింటింగ్ ప్రెస్‌లో ప్లేటు గ్రెయినింగ్, గ్రెయినింగులలో 2 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
10. ఎచర్స్: (శాఖలు 2) స్కేలు: 50-2-64-3-85.
   (i) అన్నిరకములైన ఆటోమాటిక్ ఎట్చింగు మెషిన్‌లను నిర్వహించి అపరేటు చేయగలిగి ఉండాలి.
   (ii) సింగిల్, మల్టీకలర్‌లకు సంబంధించిన లైన్, హాఫ్‌టోన్ వర్కుతోను, ఎంగ్రేవింగుతోను పరిచయము కలిగి ఉండాలి.
   (iii) ఎచింగు మెషిన్‌లను నిర్వహించడములో 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
11. మెషిన్ మైండర్స్: (శాఖ 1) (ఆర్మరోటర్, మెషిన్ బివెలింగుల కోసము) స్కేలు: 50-2-64-3-85.
   (i) ఆటోమాటిక్ బివెలింగు మెషిన్‌లను, ఆర్మరోటర్ మొదలైన వాటిని అపరేటు చేయగలిగి ఉండాలి.
   (ii) చేతితో ఎన్‌గ్రేవింగు చేయగలిగి ఉండాలి.
   (iii) ఈ రంగములో 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.
12. అక్జిలరీహాండ్స్: (శాఖలు 6) స్కేలు: 30-1-45.
   (i) ప్లేటుమేకింగు, ప్రింటింగు డౌన్ ఫ్రేమ్, ప్లేటు గ్రెయినింగు, బ్లాక్ మేకింగు సెక్షన్‌లలో అపరేటర్‌లకు సహాయం చేయగలిగి ఉండాలి.
   (ii) 1 సంవత్సరము ప్రాక్టికల్ అనుభవము ఉండాలి.

కంప్యూటింగ్ మరియు ఎస్టిమేటింగ్ సెక్షన్

1. హెడ్ కంప్యూటర్, ఎస్టిమేటర్: (శాఖలు 1. 1) స్కేలు: 80-4-1-10 5-150-7½-180.
   (i) గుర్తించబడిన ఏ సంస్థనుంచైనా ప్రింటింగ్‌లో డిప్లొమాగాని సర్టిఫికెటుగాని పొంది ఉండాలి.
   (ii) పీస్-వర్కర్స్ చేసినపనిని విలువకట్టడానికి తగు సాంకేతిక పరిజ్ఞానం, సామర్థ్యం ఉండాలి. అకౌంట్లను తయారుచేయగలిగి, బిల్ బుక్ వ్యాల్యుయేషన్ చేయగలగాలి. ప్రచురణ ధరలను రూపొందించగలిగి ఉండాలి. పరికరాల ధరలను అంచనాలు వేయగలగాలి.
   (iii) 2 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.

గమనిక:- ఈ రంగంలో అధికానుభవంఉండి ఉన్నత విద్యార్హత లున్నవారు కూడా పరిగణించబడుదురు.

2 కంప్యూటర్స్: (శాఖలు 3): అసిస్టెంటు ఎస్టిమేటర్ (శాఖలు 1) స్కేలు: 50-3 92-4 120.
   (i) సాధారణ విద్యార్హత కలిగి ఉండాలి.
   (ii) ప్రింటింగ్, బైండింగ్‌లకు సంబంధించిన లెటర్ ప్రెస్, ఆఫ్‌సెట్ ప్రాసెస్‌లలో పరిజ్ఞానం ఉండాలి.
   (iii) ముద్రణాలయంలో అన్ని విభాగాలలో జరుగవలసిన పనిని, జరిగిన పనిని గురించి నివేదిక తయారుచేయగలిగి, రిజిస్టర్‌లను నిర్వహించగలిగి ఉండాలి. పనులపై పర్యవేక్షణ జరుపగలగాలి.

వర్క్ షాప్

1. ఫీఫ్ మెకానిక్: (శాఖ 1) స్కేలు: 120-5-150-7½-210-10-300.
   (i) ఇండియాలో గాని, విదేశాలలో గాని గుర్తించబడిన సంస్థనుంచి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమాపొంది ఉండాలి.
   (ii) ప్రచురణాలయంలో ఉపయోగించే మెషినరీ, తదితర పరికరాలను, లెటర్‌ప్రెస్, ప్రింటింగ్ మెషిన్స్‌ను, ఫుల్లీ ఆటోమాటిక్ ఆఫ్‌సెట్ యంత్రాలను అపరేటుచేసి నిర్వహించ గలగాలి. వాటి మెకానిజమ్‌తో పరిచయం కలిగివుండాలి.
   (iii) ఒక భారీ వర్క్‌షాప్‌ను, పవర్ హౌస్‌ను నిర్వహించగలగాలి.
   (iv) వర్క్‌షాప్‌లో 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.
2. అసిస్టెంటు మెకానిక్: (శాఖ 1) స్కేలు: 62-3-92-4-100.
   (i) పై ప్రాసెస్‌లకు సంబంధించిన ఫుల్లీ ఆటోమాటిక్ సింగిల్ మరియు డబుల్ కలర్ ఆఫ్‌సెట్ మెషిన్‌లను, లెటర్‌ప్రెస్ మెషిన్‌లను, బైండింగ్ తదితర అక్జిలరీ మెషిన్‌లను నిర్వహించగలిగి ఉండాలి.
   (ii) ఏదైనా భారీ ప్రింటింగ్ సంస్థలో కనీసం 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం ఉండాలి.

నాన్ - టెక్నికల్

కాస్ట్ అకౌంటెంటు: (శాఖ 1) స్కేలు: 200-20-400
   (i) అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సీ, ఆడిటింగ్‌లు ప్రత్యేక సబ్జెక్టులుగా కామర్స్ గ్రాడ్యుయేట్ అయ్యుండాలి.
   (ii) ఛార్టర్డ్ అకౌంటెంట్సు పరీక్షగాని, కాస్ట్, వర్క్స్ అకౌంటెంట్సు ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా (కలకత్తా) అంతిమ పరీక్షగాని (ప్రచురణ పరిశ్రమ పరిజ్ఞానంతో) ఉత్తీర్ణులై వుండాలి.
   (iii) ప్రచురణ పరిశ్రమ పరిజ్ఞానంతో ఏదైనా ప్రఖ్యాత సంస్థలో కాస్ట్ అకౌంటెంటుగా కనీసం 3 సంవత్సరాల అనుభవం వుండాలి.

గమనిక: కాస్టు, వర్క్స్ అకౌంటెంట్సు ఇన్‌స్టిట్యూషన్ ఇంటర్ మీడియట్ పరీక్ష ఉత్తీర్ణులైనవారు, కాస్టు అకౌంటెన్సీలో మంచి ప్రాక్టికల్ అనుభవం ఉన్నవారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

తదితర అర్హతలు

పై ఉద్యోగాలకు దరఖాస్తు చేయు అభ్యర్థులకు ఉద్యోగ నియామకం తేదీ నాటికి 30 సంవత్సరాలు దాటకూడదు. అధికానుభవము ఉన్నవారి పట్ల, నిపుణులైన వారిపట్ల విద్యార్హతలు, వయోపరిమితి సడలించబడును. నియుక్తులైన అభ్యర్థులు రూల్సు ప్రకారము అలవెన్సులను పొందడానికి అర్హులు. ఇంటర్వ్యూకు పిలిచినచో అభ్యర్థులు తమ స్వంత ఖర్చుమీద హైదరాబాదులో ఇంటర్వ్యూకు హాజరవ వలెను.

అభ్యర్థి తాను దరఖాస్తు చేయదలచుకున్న ఉద్యోగము, పేరు దరఖాస్తుపై విస్పష్టముగా వ్రాయవలెను.

దరఖాస్తు ఈ క్రింది విధముగా ఉండాలి. దరఖాస్తు ఫారము చేతితో వ్రాసినదై ఉండ వచ్చును. లేక టైపుచేసినదై ఉండవచ్చును.

ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథాల ముద్రణాలయం.

హైద్రాబాద్‌లో ఉద్యోగానికి దరఖాస్తు.

1. దరఖాస్తు చేసిన ఉద్యోగము పేరు.
2. అభ్యర్థి పేరు.
3. చిరునామా.
4. వయస్సు పుట్టిన తేదీ.
5. వెనుకబడిన జాతికి, కులానికిగాని, షెడ్యూల్డు తరగతులకుగాని చెందినవాడా?
6. విద్య, తదితర అర్హతలు.
7. అనుభవము.
8. ముల్కీ ఉన్నదా?
9. దరఖాస్తు చేసిన ఇతర ఉద్యోగాల వివరణ.

విద్యార్హత, అనుభవము, జాతి (వెనుకబడిన తరగతి లేక కులము, షెడ్యూల్డు తరగతి లేక కులమునకు చెందిన వాడయినచో) ముల్కీలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇంటర్వ్యూ సమయములో చూపించ వలయును.

దరఖాస్తు ఫారాలు ఈ క్రింది చిరునామాకు పంపాలి: "సూపరింటెండెంటు, ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథాల ముద్రణాలయము, హైదరాబాద్" దరఖాస్తు ఫారాలు 4-11-1961 తేదీనాటికి చేరాలి. ప్రభుత్వోద్యోగాలలో ఉన్నవారు తమ అధికారుల ద్వారా పంపవలయును.

(సం) సూపరింటెండెంట్,
ఆంధ్రప్రదేశ్ పాఠ్య గ్రంథాల ముద్రణాలయము,
హైదరాబాద్.

ప్రభుత్వ ఖాళీ జాగాలను ఆక్రమించటం విరమించాలి

రాష్ట్ర స్థానిక స్వపరిపాలనా మంత్రి విజ్ఞప్తి

సికింద్రాబాద్, అక్టో 8

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సికింద్రాబాదు డివిజనల్ కార్యాలయ భవనానికై మేయరు శ్రీ రామమూర్తి నాయుడు నిన్న ఉదయం సికింద్రాబాదులోని హైద్రాబాదు స్టేట్ బ్యాంకు యెదురుగావున్న ఖాళీస్థలంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షత వహించారు.

కార్యాలయ భవన శంకుస్థాపన కార్యక్రమానికి పురప్రముఖులు, శాసనసభ్యులు, కార్పొరేషన్ సభ్యులు హాజరయ్యారు. వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైనది. ఈ సందర్భంలో మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు చేసిన ప్రసంగములో గాంధీజయంతినాడు డివిజనల్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన జరగటం తమకు యెనలేని ఆనందం కలుగుతున్న దన్నారు. అచిరకాలంలోనే కార్పొరేషన్ కేంద్ర కార్యాలయానికి బషీర్‌బాగ్ పరిసరాలలో స్వంతభవన మేర్పడే అవకాశమున్నదన్నారాయన. జాతిపిత పూజ్య బాపూజీ సేవా నిరతికి మేయర్ జోహార్లు అర్పించారు.

రాష్ట్ర స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు చేసిన ఉపన్యాసంలో గాంధీ జయంతి రాష్ట్రంలో పారిశుద్ధ్య దినోత్సవంగా జరుపబడుతున్నదని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు యీ ఉత్సవాన్ని యేడాది పొడుగునా (పారిశుద్ధ్యకార్యక్రమం) తృప్తికరంగానిర్వహించబడేటట్లు శ్రద్ధ తీసుకోవాలని హితవుచెప్పారు.

కత్తి వ్యాపారాన్నిగురించి ఆయన ప్రస్తావించి దీనిని వెంటనే తొలగించుటకై మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు కృషిచేయాలని ఇది వారి కనీస ధర్మమని, కత్తి కార్యకలాపాలను రూపుమాపుటకై ప్రతిఒక్కరూ దీక్ష పూనాలనీ విజ్ఞప్తిచేశారు. పొషధాలు కూడా కత్తి చేయబడటం విచారకరమని ఆయన పేర్కొన్నారు.

వ్యక్తులు ప్రభుత్వ ఖాళీస్థలాలను ఆక్రమించుకొని పాకలు నిర్మించుకొనుట తగదనీ యీ అలవాటును మానుకోవాలన్న అభిప్రాయాన్ని మంత్రి శ్రీ యం. నరసింగరావు వెలిబుచ్చారు.

ఈకార్యక్రమం ప్రారంభంకావటానికిముందు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ యం.లోకనాథం అతిథులకు స్వాగతంచెప్పి పూర్వసికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ భవనము నిర్మించాలని గతంలోనే నిర్ణయించి ఒకపథకాన్ని రూపొందించిన దన్నారు. ఆపథకం క్రింద గత ఎనిమిదేండ్లుగా సికింద్రాబాద్ కార్పొరేషన్ కృషిచేసిందని పేర్కొంటూ సవరించబడిన ఈపథకం దృష్ట్యా రెండంతస్థులభవనంనిర్మించుటకు రు. 6 లక్షలు ఖర్చు కాగలదనీ, క్రింది అంతస్థులో వెయ్యిమంది కూర్చొనుటకు వీలుగా ఒక ఆడిటోరియం కూడ యేర్పాటు చేయబడుతుందని తెలియజేశారు.

యోగిరాజ్ సూర్యదేవ్ దీక్షా విరమణ

అమృతసర్, అక్టో 8

నిన్న సాయంత్రం 7 గంటలకు యోగిరాజ్ సూర్యదేవ్ తమ నిరశన దీక్షను విరమించుకున్నారు.

వీరు నిన్నటితో 49 రోజులు దీక్ష బూనారు. వీరి వయస్సు 60 సంవత్సరాలు. ఈ దీక్షా కాలములో వీరు 37 పౌండ్లు తగ్గారు. వారము రోజుల వరకు ద్రవరూపమైన ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందని పక్షము రోజుల వరకు పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్లు వీరికి సలహా ఇచ్చారు.

సూర్యదేవ్ తేనె, ఆవు పాలు, నెయ్యి, పెరుగు, గంగాజలము కలిపిన పంచామృతాన్ని స్వీకరించారు. వీరి దీక్షా విరమణను పది వేల మంది ప్రజలు తిలకించారు. "హిందీ భాష అమర్ రహె, అఖండ్‌భారత్ జిందాబాద్, సూర్యదేవ్ జిందాబాద్ అనే నినాదాలు" మిన్నుముట్టినవి. పదేండ్ల బాలిక అందిచ్చిన పంచామృతాన్ని సూర్యదేవ్ త్రాగారు. ఆ తరువాత మరో గ్లాసు పండ్లరసము సేవించారు.

.....

పోలీసు స్టేషన్ల పరిశుభ్రత పోటీ

హుస్సేనీఆలం స్టేషన్‌కు ప్రథమ బహుమతి

హైదరాబాదు, అక్టో 8

నగరపోలీసు స్టేషన్ల పారిశుద్ధ్యపు పోటీలో హుస్సేనీఆలం లా అండ్ ఆర్డర్ స్టేషన్‌కు ప్రథమ బహుమతి, సికిందరాబాదు వెస్టు ట్రాఫిక్ స్టేషనుకు రెండో బహుమతి, నాంపల్లి లా అండ్ ఆర్డర్ స్టేషన్‌కు మూడో బహుమతి లభించాయి.

మొత్తము 32 లా అండ్ ఆర్డర్ స్టేషన్లు, 11 ట్రాఫిక్ స్టేషన్లు పోటీలో పాల్గొన్నాయి. త్రియుతులు విక్టర్, వర్గీస్, సర్దార్ హుస్సేన్‌లు నిర్ణాయక సంఘముగా వ్యవహరించారు. నిన్న పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సంబియార్ బహుమతు లందజేశారు. పరిశుభ్రత కూడా క్రమశిక్షణను సూచిస్తుందనీ బాహ్యంగా వ్యక్తుల పరిశుభ్రతే కాకుండా కార్యస్థానాల పరిశుభ్రత కూడా అవసరమనీ ఐ. జి. పి. అన్నారు. దగువవారు పొరబాటుగా సంచరిస్తున్నప్పుడు అధికారులు మందలిస్తూ వారిలో కర్తవ్య పరత్వాన్ని కలిగించాలని కూడా ఆయన యీ సందర్భముగా ప్రస్తావించారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు అందుబాటుగా ఆకర్షకంగా ఉంచడానికి పోలీసు శాఖ కృషి చేయాలన్నారు.

పోలీసు కమిషనర్ శ్రీ సాతూర్ స్వాగతోపన్యాసమిస్తూ యీ పారిశుద్ధ్య పోటీ ఆరువేలల కొకసారి జరుపబడుతుందనీ యీసారి నిర్ణాయక సంఘములో మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌ను కూడా చేర్చుకోవాలన్న సూచన అనుసరించబడగలదనీ అన్నారు.

తరువాత అల్పాహార విందు జరిగింది. (మా. వి)

(మొదటి పేజి తరువాయి)

సిన అవసరమున్నదని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ చెప్పారు. అధికార వికేంద్రీకరణసూత్రాలు అమలుఅయిన కారణాన ప్రతి గ్రామీణుడు ఒక పరిపాలకుడుగా రూపొందాడు. దేశాన్ని ఉన్నతస్థాయిలో చక్కదిద్దుటకయి ప్రతి వ్యక్తి కృషి చేయాలని వీటన్నిటి దృష్ట్యా సర్వోదయసిద్ధాంతాలు బాగా వ్యాప్తిలోకి తీసుకు రావలసిన అవసరమెంతైనా వున్నదని ప్రజలు భగవద్భక్తి అలవర్చుకొని మంచి కట్టుబాట్లతో మెలగాలని ఆయన ఉద్బోధించారు.

అనంతరం శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, శ్రీ రామకృష్ణధూత్ పండిత నరేంద్రజీ ప్రభృతులు తెలంగాణాలో మద్యనిషేధచట్టం అమలుపరచవలసిన అవసరాన్ని గురించి, సత్యముఅహింస గురించి ఉపన్యసించారు. శ్రీ టోకర్సీ కపాడియా వందన సమర్పణ చేశారు. పండిత దేవేంద్రవిజయజీ(బొంబాయి) గాంధీజీపై పాటలు పాడారు.

6-10-61

మ॥ 2-30 కు విడుదల

కొత్త జంటను వెండితెరపై చూడండి

శశికపూర్ & నంద

కృష్ణన్ ఛోప్రా వారి:

చార్ దివారి

తా: మన్ మోహన్ కిషన్, లీలా ఛట్నీస్, సులోచన, నూతన శారదా నీనా.

దర్శకత్వం కిషన్ ఛోప్రా — సంగీతం సలీల్ చౌదరి

లిరిక్స్:- శైలేంద్ర.

జమ్‌ఖుడ్ మహల్

హైదరాబాద్, (ఎయిర్ కండిషన్డ్)

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

మినర్వా

సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—జన చిత్రా విడుదల.

రేపే మధ్యాహ్నం 3 గం॥ లకు మ్యాట్నీతో విడుదల

కనువిందుగా, హుషారుపసందుచేసే వెన్నెల వెలుగులలో మహోజ్వల సాంఘిక చిత్రం!

శరత్ బాబు వాగ్దత్త ఆధార